## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR** Qadian

సంపుటి 6 సంచిక 21

వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

**27 మే 2021 క్రీ, శ.** **27 హిజ్రత్ 1400 హి, శ.**

**14 షవ్వాల్ 1442 హి, ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَہۡلَ الۡکِتٰبِ قَدۡ جَآءَکُمۡ رَسُوۡلُنَا یُبَیِّنُ لَکُمۡ کَثِیۡرًا مِّمَّا کُنۡتُمۡ تُخۡفُوۡنَ مِنَ الۡکِتٰبِ وَیَعۡفُوۡا عَنۡ کَثِیۡرٍ ۬ؕ قَدۡ جَآءَکُمۡ مِّنَ اللّٰہِ نُوۡرٌ وَّکِتٰبٌ مُّبِیۡنٌ (المائدہ:16)

అనువాదం: ఓ పవిత్ర గ్రంథమును అందుకున్న ప్రజలారా! నిశ్చయముగా మా ప్రవక్త వచ్చియున్నాడు. మీరు పవిత్ర గ్రంథములోని ఏ అంశములను దాచు చున్నారో వాటిని అతడు స్పష్టముగా మీకు తెలియజేయు చున్నాడు. ఎన్నింటినో అతడు క్షమిస్తున్నాడు. నిశ్చయముగా మీ వద్దకు అల్లాహ్ నుండి ఒక తేజోవంతమైన, ప్రకాశవంతమైన గ్రంథము వచ్చియున్నది.

మేము ప్రకటనల ద్వారా పదే పదే ప్రజలను ఇటువైపు పిలవడంలోని ఆంతర్యము కూడ ఇదే. అనగా మేము ఏ దైవాన్ని పొందామో, ఏ దైవాన్ని చూసామో, ఆ దైవంను గూర్చి వారికి కూడ తెలియజేయాలని కోరుకుంటున్నాము.
**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### దైవ సన్నిధిలో దైవాంశ సంభోదితుల స్థాయి:

ఒక వ్యక్తి అవమానించబడి నాశనమైపోవు స్థితికి చేరుకున్న కూడ దేవుడు అతనిని పటించుకోకపోవడం అనేది దైవత్వంలో లేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అలా ఎన్నడు జరుగదు. పైగా ఏ విధముగానైతే దేవుడు ఏకేశ్వరుడు, సాటిలేనివాడో అదే విధముగా అతని దాసుడు కూడ వ్యక్తిగతంగా, ఇతరులు అతనికి సాటి రాని విధముగా ఉండాలని కోరుకుంటాడు. అలాంటి దాసుడిని ప్రపంచపు ఏ మానవ శక్తి కూడ ఎదురించలేదు. నలువైపుల నుండి అతనిపై దాడులు జరుగుతాయి, ప్రతి దాడి చేయువాడు ఆ దాసుడి శక్తిని తెలుసుకోకుండానే అతడిని నాశనం చేస్తాను అని భావించుకుంటాడు. కాని చివరికి అతడు ఆయా దాడుల నుండి బయటపడడంను చూసి ఏదో అద్భుత శక్తి అతనికి సహకరిస్తుందని గ్రహిస్తాడు. ఒకవేళ అతనికి ఈ విషయం ముందుగా తెలిసినచో అతడు ఇలా దాడులు చేసేవాడు కాదు. కావున దేవుని సన్నిధిలో ఒక స్థానంను సాధించుకున్న ఆ మహాత్ములు ఈ ప్రపంచంలో దేవుని ఉనికి, అస్థిత్వానికి ఒక నిదర్శముగా నిలుస్తారు. కావున ప్రతి ఒక్క వ్యతిరేకి తన పన్నాగం నుండి అలాంటి గొప్పవారు తప్పించుకోలేరని బాహ్యముగా భావిస్తుంటారు. ఎందుకనగా వ్యతిరేకుల అన్ని రకాలు ప్రయత్నాలు, ఎత్తుగడలు వారిని ఈ స్థాయి వరకు తీసుకవచ్చును. కాని ఆ మహాత్ములు వారి పన్నాగాల నుండి ఎంతో గౌరవంగా, సురక్షితముగా, క్షేమముగా బయటపడినప్పుడు వారు ఒక్క క్షణం కోసం ఆశర్యంలో మునిగిపోతారు. ఒకవేళ మానవ ప్రయత్నాలే అయినచో వారు ప్రాణాలతో బయటపడడం సాధ్యమయ్యేది కాదు. కాని ఇప్పుడు ఆ మహాత్ములు సురక్షితముగా బయటపడడం మానవ ప్రయత్నం కాకుండా దేవుని అద్భుత కార్యమని తెలుస్తుంది. కావున దైవ సన్నిధిలో ఒక స్థాయిని ఏర్పర్చుకున్న వారిపై వ్యతిరేకుల నుండి దాడులు ఎందుకు జరుగుతాయో బహుశా ఇప్పుడు అర్థమై ఉంటుంది. విజ్ఞానం, వివేకములు లేని కొందరు మూర్ఖ ప్రజలు ఇలాంటి వ్యతిరేకతలను అవమానముగా భావిస్తుంటారు. కాని ఇలాంటి అవమానంలోనే మహాత్ముల గౌరవం, ప్రత్యేకతలు బహిర్గతమవుతాయని, అవి దేవుని ఉనికి, అస్థిత్వానికి ఒక సంకేతాముగా నిలుస్తాయని సాధారణ ప్రజానికానికి తెలియదు. అందుకే ఆ మహాత్ములు దైవ సంకేతాలుగా పిలువబడుతారు.

మొత్తానికి మేము ప్రకటనల ద్వారా పదే పదే ప్రజలను ఇటువైపు పిలవడంలోని ఆంతర్యము కూడ ఇదే. అనగా మేము ఏ దైవాన్ని పొందామో, ఏ దైవాన్ని చూసామో, ఆ దైవంను గూర్చి వారికి కూడ తెలియజేయాలని, అదే విధముగా మానవుడు త్వరగా దైవాంశ సంభోదితుడిగా మారుటకు కావలసిన మార్గమును కూడ తెలియజేయాలని కోరుకుంటున్నాము. కావున స్వయముగా మానవులు తన ప్రయత్నాల ద్వారా ఆ స్థాయికి చేరుకోకుండా కేవలం కథలు, గాథల ద్వారా ఎవరు కూడ ధర్మజ్ఞానం, ధార్మికతలో ప్రగతిని సాధించలేరని మేము భావిస్తున్నాము. ఈ స్థాయి మేము అనుసరిస్తున్న మార్గములో కాకుండా మరే మార్గంలో కూడ లభించదు. ఆ మార్గం కొరకు కఠినతరమైన ప్రాయసాలు, ప్రాణాంతక కర్మల అవసరమేమి లేదు. ఇక్కడ మనస్సుయే ప్రాధానం. దేవుడు మనస్సునే చూస్తాడు. కావున ఏ మనస్సులో దైవ ప్రేమాభిమానాలు ఉంటాయో అట్టి మనస్సుకు విగ్రహాల అవసరం ఎందుకు ఉంటుంది?. విగ్రహారాధనల ద్వారా మానవుడు ఎన్నడు కూడ ఖచ్చితమైన, నమ్మకమైన ఫలితాలను పొందేలేడు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 292)

**సృష్టిలోని ప్రతి అణువు అతని ఉనికికై సాక్ష్యం ఇస్తుండగా ఆ అదృశ్య శక్తిని దైవంగా భావించకుండా మరేమి చేయగలడు.**

ఈ సూక్తులలో దాగి యున్న విజ్ఞత ఏమిటనగా పైన పేర్కొనబడిన సూక్తులలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేస్తున్నాడు. "అలీఫ్ లాం, మీం. జాలికల్ కితాబు లా రైబ ఫీహి హుదల్లిల్ ముత్తకీన్" అనగా ఈ గ్రంథము అల్లాహ్ తాలా విజ్ఞానంతో అవతరించినది. మరియు అతని విజ్ఞానం పొరపాట్లు, తప్పిదాలు లేని విజ్ఞానం. అందువలనే ఈ గ్రంథము అన్ని రకాల కలిపితాలనుండి పరిశుద్ధమైనది. అల్లాహ్ యొక్క విజ్ఞానం మానవుని పరిపూర్ణితుడిని చేయుటకు కావలసిన పూర్తి సామార్థ్యమును కల్గి యుంటుంది. అందువలనే ఈ గ్రంథము నిష్ఠాపరులకు మాత్రమే పరిపూర్ణమైన మార్గదర్శనం చూపుతుంది. మరియు మానవ స్వభావం చేరుకొను చివరి గమ్యస్థానం వరకు వారిని చేర్చుతుంది. అంతేగాకా పై సూక్తులలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేసినాడు. కనిపించని దైవాన్ని విశ్వసించిన వారు, నమాజ్‌లు సల్పువారు, మరియు తమ సంపధలో నుండి కొంత ధనంను దైవ మార్గములో ఖర్చు చేయువారు, మరియు పవిత్ర ఖుర్ఆన్, దాని కన్న పూర్వపు గ్రంధాలపై విశ్వాసంను కల్గి యున్నవారే నిష్ఠాపరులు, వారే మార్గదర్శనం పొందువారు, వారే విముక్తిని పొందెదరు. ఈ సూక్తులతో నిశ్చయముగా తెలియునది ఏమనగా ప్రవక్తలను అనుసరించకుండా, వారి ఆదేశాలను పాటించకుండా విముక్తిని పొందలేరు. కావున పై సిద్ధాంతము ఎంతో విశ్వసనీయమైనది. ఉదా॥ నమాజ్‌లు సలుపకుండా విముక్తి లభించదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణను వీడి కేవలం దైవ ఏకత్వంతో విముక్తి పొందుటకు ప్రయత్నించేవారు అసత్యులు. ఒకవేళ వారు సత్యవంతులే అయినచో, వారు కనిపించని దైవాన్ని విశ్వసించి, నమాజ్‌లు సల్పుచు, ఉపవాస దీక్షను కొనసాగించుతు,తమ ధనము నుండి కొంత దైవ మార్గములో ఖర్చు చేయుచు, పవిత్ర ఖుర్ఆన్ మరియు పూర్వపు గ్రంధాలను విశ్వపించుతు ఉన్నచో అల్లాహ్ తాలా "హుదల్లిల్ ముత్తఖీన్" అని తెలుపుటలో గల అంతర్యము ఏమిటి? వారందరు పై ఆదేశాలను ముందు నుండే ఆచరిస్తు మార్గదర్శనం పొందినవారు. అలా అయినచో వారు పొందిన దానినే మరల పొందుటకు ప్రయత్నించడమనేది కేవలం వృదా ప్రాయసమే. (8వ పేజిలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి ఏమి లేదని ఎవరిని కూడ తిరిగి పంపేవారు కాదు.**

(1277) ఒక మహిళ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక నేత పంచను తీసుకవచ్చి " మీరు కప్పుకుంటారనే ఆకాంక్షతో ఈ పంచను నేను నా చేతితో తయారు చేశాను " అని విన్నవించుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పంచను తీసుకున్నారు. హుజూర్ (స) కు కూడ ఒక పంచ కోసం ఎదురు చూస్తుండెను. కావున హుజూర్ (స) ఆ పంచెను కట్టుకొని పని మీద బయటికి వెళ్ళారు. ఒక వ్యక్తి ఆ పంచను చూసి పొగుడుతూ, ఇది చూడడానికి చాలా మంచిగా ఉన్నది. కావున దీనిని నాకు బహూకరించినచో బాగుండును అని అభ్యర్థించాడు. అందుకు అనుచరులు నీ పద్దతి బాగాలేదు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అది చాలా బాగుగా ఉన్నది, దానిని హుజూర్ (స) కట్టుకుంటున్నారు, అది చూసి కూడ నీవు ఆ పంచకావాలని అడుగుచున్నావు. ఏదేని వస్తువును అడిగినచో ఇవ్వకుండా ఉండలేరనే విషయం నీకు తెలియదా? అని ఆ వ్యక్తితో అన్నారు. అందుకు ఆ వ్యక్తి దేవుని ప్రమాణం! నేను దానిని కట్టుకోవడానికి అడుగలేదు. దానిని నేను నా శవ వస్త్రముగా ఉపయోగించుటకు అడుగుచున్నాను అని తెలిపారు. మరల కథకుడు ఇలా పేర్కొన్నారు. మొత్తానికి ఆ పంచ ఆ వ్యక్తికి శవ వస్త్రముగా ఉపయోగించబడింది.

హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా రజి గారు ఈ హదీస్‌ను వివరిస్తూ ఈ విధముగా తెలిపారు: ఆ వ్యక్తి అలా పంచను అడుగడాన్ని అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌లు తప్పుగా భావించారు. కాని ఆ పంచను ఆ వ్యక్తి శవ వస్త్రముగా ఉపయోగించుకుంటాను అని తెలుపగానే వారు మౌనంగా ఉండిపోయారు. ఎవరు కూడ తిరిగి మాట్లాడలేక పోయారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ పంచ అవసరం ఉన్నప్పటికి కూడ హుజూర్ (స) దానిని ఆ వ్యక్తికి అనుగ్రహించడం జరిగింది. అదే విధముగా యూసిరూన అలా అన్‌ఫుసిహిం వలౌ కాన బిహిం ఖసాసతున్‌కు ఉదాహరణను నెలకొలిపారు.

(సహి బుఖారి, సంపుటి 2, కితాబుల్ జనాయిజ్, ప్రచురణ ఖాదియాన్ 2006).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

మరి కొన్ని రోజుల తరువాత రాబోవుచున్న ఖిలాఫత్ దినోత్సవంను పురస్కరించుకొని, మే 27, 2016నాటి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారి జుమా ప్రసంగంను పాఠకుల కొరకు ఇక్కడ అందించడం జరుగుతుంది.

నేడు 27 మే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత ఈ రోజునే ఖిలాఫత్ ప్రారంభమైనదనే విషయము అహ్మదీయులందరికి తెలుసు. అందువలనే అహ్మదియ్య జమాఅత్‌లో ఈ రోజును ఖిలాఫత్ దినోత్సవముగా జరుపుకొందురు. అల్లాహ్ తాలా వాగ్దానం, ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రెండవ శక్తిని గూర్చి అందించిన శుభవార్త ప్రకారం మనమందరం విచ్చల విడిగా విడిపోకుండా అందరిని ఏకం చేసి ఒక దండ వలే అల్లినందున మనము ఈ రోజు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచున్నాము. ఇందుకే అహ్మదియ్య ఖిలాఫత్ సదా కొనసాగుటకు, కొనసాగించుటకు మనము అన్ని రకాల త్యాగములు చేయుటకు సిద్ధముగా యున్నామని ప్రతిజ్ఞ చేస్తూ ఉంటాము. (ఇన్షాఅల్లాహ్)

ఈ ప్రతిజ్ఞను పూర్తి చేయుటకు ఒక తరం తరువాత మరో తరం సుస్థిరతతో త్యాగములు సమర్పించినదని అహ్మదియ్య జమాఅత్ యొక్క 108 సం॥ చరిత్ర సాక్షిగా యున్నది. ఇప్పుడు జమాఅత్‌లో యున్నవారికి మరియు ఇన్షాఅల్లాహ్ రాబోవు కాలంలో జమాఅత్‌లో చేరు ప్రతి ఒక్కరికి అల్లాహ్ తాలా ఈ ప్రతిజ్ఞను పూర్తి చేయు అనుగ్రహమివ్వుగాక!

దాసున్ని దేవుని సామిప్యంనకు చేర్చుట, అల్లాహ్ తఆలా యొక్క హక్కులన్నింటిని చెల్లించుట, మరియు అతని దాసులు పరస్పరం ఒకరి హక్కులు మరొకరు చెల్లించునట్లు తీర్చిదిద్దుటయే తన అవతరణ ఉద్దేశమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. అల్ వసియ్యత్ సంచికలో ఖిలాఫత్ వ్యవస్థను గూర్చిన శుభవార్తను అందించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వీటిని మనము మన జీవిత బాగంగా మలుచుకోవలెనని ఉపదేశించిరి. అల్ వసియ్యత్ సంచికలో ఒక చోట వారు(అ) ఇలా తెల్పిరి:

" ఒకవేళ మీరు పూర్తి విధేయతతో అల్లాహ్ ఆస్థానంలో మ్రోకరిల్లినచో, మీరు దేవుని గౌరవప్రదమైన ఒక సమాజంగా రూపుదిద్దుకొందురని నేను అల్లాహ్ కోరికానుసారం మీకు తెలుపుచున్నాను. దేవుని ఔనత్యమును మీ హృదయాలలో నిలుపుకొనుము. అతని ఏకేత్వ స్వీకరణను కేవలం నోటి మాటల ద్వారా గాకుండా తమ ఆచరణల ద్వారా నిరూపించుము. తద్వారా అల్లాహ్ తాలా కూడ తన స్వచ్ఛతను, అనుగ్రహమును మీపై బహిర్గతము చేయును".

మరల ఇలా తెల్పిరి: "అసూయను వీడుము. మానవ జాతి పట్ల సానుభూతితో వ్యవహరించుము. నిష్ఠ పరతతో కూడిన ప్రతి మార్గమును ఎంచుకొనుము. ఏ మార్గము వలన నీవు స్వీకరించబడుదువో ఏవరికి తెలుసు". (అల్ వసియ్యత్ సంచిక, రుహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 308)

కావున ఒకవేళ మనము ఏకేశ్వరవాదంపై సుస్థిరంగా నున్నచో మరియు మానవ జాతి పట్ల సాను భూతితో వ్యవవహరించుటలో వృద్ధి చెందినచో, అహ్మదియ్య ఖిలాఫత్‌తో మమేకమైనచో, అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానములన్ని నెరవేర్చుటను మనమందరము తిలకించెదము. అల్లాహ్ తాలాతో ఈ విషయంను తెలుసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు శుభవార్తను అందించిరి. వారు మరల ఇలా తెల్పిరి:

" అల్లాహ్ తాలా మిమ్ములను వృదా చేయునని భయమునొందకుము. మీరు దేవుని హస్తముల ద్వార భూమిలో విత్తబడిన విత్తనములు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపుచున్నాడు, ఈ విత్తనము పెరుగును, వికసించును. నలు వైపుల నుండి దీనికి కొమ్మలు చిగురించును, ఒక పెద్ద వృక్షము వలే మారును"

(అల్ వసియ్యత్ సంచిక, రుహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 309)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాపించిన జమాఅత్ వృద్ధి చెందును అని పేర్కొనుటలో ఎలాంటి సందేహము లేదు. ఇది అల్లాహ్ వాగ్దానము. మనము అల్లాహ్ హక్కులను, అతని దాసుల హక్కులను నెరవేర్చుటలో మనమే స్థాయిలో ఉన్నామో ప్రతి ఒక్కరు పరీశీలించుకోవలెను. ప్రపంచీకుల దృష్టియంతయు మనపైనే గలదు. ఏకేశ్వరత్వంను సుస్థిరపర్చు బాధ్యతను కూడ అల్లాహ్ తాలా మనకు అప్పగించడం జరిగినది. స్వయంగా మీరు కూడా అల్లాహ్‌కు సామీప్యులవుతు, ప్రపంచీకులను కూడా ఒకే ఒక్క ఆరాధకుడైన అల్లాహ్‌కు సామీప్యులను చేయుటకు ప్రయత్నించుము. మరియు మానవ విలువలను కాపాడుటకు ప్రయత్నించుము.

కొద్ది రోజుల క్రితం నేను scandinavia దేశములో పర్యటించినాను. ఆ సమయంలో అక్కడి మీడియా, విద్యావేత్తల సమూహము మీ ఉద్దేశములేమిటని నన్ను ప్రశ్నించెను. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఏ లక్ష్య సాధన కొరకు అవతరింపజేసెనో ఆ లక్ష్య సాధనే అహ్మదియ్య ఖిలాఫత్, అహ్మదియ్య జమాఅత్ ఉద్దేశములని, అవి దాసున్ని అల్లాహ్ తఆలాకు దగ్గరగా చేయుటకు పూర్తిగా కృషి చేయుట. మానవ జాతి హక్కులు చెల్లించుట. ఇంతకు మించి మాకెలాంటి మరో ఉద్దేశము లేదని నేను వారికి సమాధానము నిచ్చితిని. ఎందుకనగా నేడు ప్రపంచము దేవున్ని మరచిపోతున్న దృశ్యంను మనము చూస్తున్నాము. ప్రజాసేవ ముసుగులో తమ స్వార్ధములను పొందుటకై సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీటి వలన మరిన్ని ఆందోళనలు ఏర్పడుచున్నాయి. దేశముల, జాతుల మధ్య గల సంబంధాలలో దూరములు ఏర్పడుచున్నవి. తమ స్వప్రయోజనాలు లేకుండా నిస్వార్థంగా కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు మనము ఏ విధముగా ఈ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామనే విషయం నేటి కాలపు ప్రపంచీకులకు అతి కష్టముగా అర్థం అవుతుంది. అహ్మదీయులనబడే మీరు ప్రస్థుతం ప్రేమ, అభిమానమనే నినాదాలతో ప్రజలకు దగ్గరవుతూ, వారిని మీ చెంతన చేర్చుకొనుచు, మీరు శక్తి వంతులైన తదుపరి ప్రభుత్వాలను తమ ఆదీనంలోకి తెచ్చుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. ఇదియే మీ లక్ష్యము. ఇందు కొరకే మీరు ఈ మార్గమును ఎంచుకొన్నారని నేటి ప్రజలు, ప్రభుత్వాలు మనపై ఇలాంటి అభిప్రాయంను కల్గియున్నాయి. స్టాక్ హోం విశ్వవిద్యాలయపు ఇస్లామీయ విభాగంనకు చెందిన ఒక ఆచార్యుడు ఒక సందర్భమున నన్ను ఇలా ప్రశ్నించగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పధ్యపు పంక్తిని నేను సమాధానంగా వారికి తెలిపితిని.

مجھ کو کیا ملکوں سے میرا ملک ہے سب سے جدا
مجھ کو کیا تاجوں سے میرا تاج ہے رضوان یار

ఇదియే అహ్మదియ్య ఖిలాఫత్ మరియు జమాఅత్ అహ్మదియ్య ముఖ్యోద్దేశము. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ ప్రయాణములో కూడ మీడియా వారితో చాలా ఇంటర్వ్యూలు జరిగినవి. ఇతరులతో కలిసి మాల్మో మస్జిద్ ప్రారంభోత్సవముతో పాటు డెన్మార్క్, స్టాక్ హోమ్‌లో రెండు receptions జరిగినవి. ఇందులో ఇస్లాం, పవిత్ర ఖుర్ఆన్ సరియైన బోధన, ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆదర్శము, నలుగురు ప్రాధిమిక ఖలీఫాల ఆదర్శముల గుర్చి చర్చించడమైనది. అనంతరం నేడు మాకు ఇస్లాం స్వచ్ఛమైన బోధన గురించి తెలిసినదని అధికులు బహిరంగంగా ప్రకటించిరి. అన్ని చోట్ల ఇలానే జరుగును.

నేడు ప్రపంచంలోని అనేక దేశాలలో జమాఅత్ అహ్మదియ్య నిర్వహించు శాంతి సమావేశాలు, కార్యక్రమాలు మరియు ప్రపంచ శాంతికి చెందిన వేడుకలలో కూడ ప్రజలు పై విధముగానే తమ అభిప్రాయంను వెల్లడించుచున్నారు. అంతేగాకా ప్రపంచ నలుదిక్కులలో అది తూర్పు, పడమరలైనను, ఉత్తర దక్షణాదులోనైనను ఒకే ఆంశంపై, ఒకే విధమైన వేడుకలను అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలను ముమ్మరం చేయుచున్నారు. ఇందుకు గల కారణం కేవలం జమాఅత్ అహ్మదియ్య సభ్యులందరు ఖిలాఫత్ వ్యవస్థతో మమేకమైనారు. మరియు ఖలీఫా ఆదేశాను సారమే వారు ఈ కార్యక్రమాలు నిర్వహించెదరు.

నేడు అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా ద్వారానే మాకు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలు తెలిసినవని అధికులు ప్రకటించినట్లు నేను ఇంతకు ముందు తెలిపితిని. కావున గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత కొనసాగుచున్న ఖిలాఫత్ వ్యవస్థయే కేవలం వారి(అ)ని విశ్వసించిన వారికే మార్గదర్శనం చూపకుండా ఇతరులకు, ఇస్లాంను దిక్కరించు వారికి, ఇస్లాం పేరుతో భయ భ్రాంతులకు గురి అయిన వారందరికి కూడా సరైన ఇస్లాం బోధనలను వివరించుచున్నది. అందుకు అనుగుణంగా ఉదాహరణలను నెలకొల్పుచున్నది. మన వేడుకలలో పాల్గొన్న ఇతరులపై ఎలాంటి ప్రభావము పడినదో తెలిసేందుకు నేను కొన్ని ఉదాహరణలను తెలుపుదును.

డెన్మార్క్‌లోని ఒక హోటల్లో reception ఏర్పాటు చేసిరి, అందులో పార్లమెంట్‌కు చెందిన సభ్యులు, సాంస్కృతిక, ఆధ్యాత్మిక శాఖలకు చెందిన మంత్రివర్యులు, రాజకీయ నాయకులు, విజ్ఞానవేత్తలు, పట్టణ పాలకాధికారులు, ఎం,బి,సి,సి,యు ల ప్రతినిధులు కూడ ఆ reception లో పాల్గొనిరి. వారందరు ఆ కార్యక్రమాలను తిలకించి మా అందరికి నేడే ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలు తెలిసినాయని నిస్సంకోచంగా వారు తమ తమ అభిప్రాయాలను వెల్లడించిరి.

ఒక డేనిష్ అతిథి స్టెన్ హాఫ్‌మన్ గారిట్లనిరి. ఖలీఫా ఉపన్యాసము విని నాకు చాలా మనశ్శాంతి, సంతోషము కలిగినది. నేటి ఈ యుగంలో ఇటువంటి సందేశము ఎంతో అవసరమున్నది. స్కెండినేవియాలో ఖలీఫా పదములను మంచిగా అర్థము చేసుకోవాలని అనిరి.

డెన్మార్క్‌కు చెందిన వారు అధిక సంఖ్యలో కార్యక్రమములో పాల్గొనిరి. డేన్మార్క్ పట్టణము పట్టణ పాలనాధికారి, రాజకీయ నాయకులు, ఇతర విద్యావేత్తలు కూడ పాల్గొనిరి, నాక్‌స్కో చెందిన ఒక కౌన్సిల్ సభ్యులు ఇట్లనిరి. ఖలీఫా ఉపన్యాసము చాలా ప్రభావితం చేసినది. (9వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా అను(గహం వలన ప్రస్తుతం మనం రమజాన్ మాసంలో ప్రయాణిస్తున్నాము. రెండు రోజుల తరువాత చివరి దశకంలోకి చేరుకుంటాము. ఒకానొక సందర్భములో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా రమజాన్ మాసపు చివరి దశకంలో నరకం నుండి మోక్షాన్ని ప్రసాదిస్తాడు.

నేటి రోజులలో ప్రత్యేకించి అహ్మదీయులు ఈ దుఆల వైపు తప్పకుండా దృష్టి సారించవలెను. కొన్ని దేశాలలో, ప్రత్యేకించి పాకిస్తాన్‌లో, ఇతర ముస్లిం దేశాలలో సాధారణముగా జమాఅత్‌కు వ్యతిరేకముగా చర్యలు చేపట్టుచున్నారు. మనకు వ్యతిరేకముగా విద్వేషపూరిత కుట్రలకు పాల్పడుచున్నారు. వారు చేస్తున్న కుట్రల నుండి అల్లాహ్ తాలాయే మనలను రక్షించునుగాకా!. మరల ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు. ఏ వ్యక్తి అయితే నాపై స్వచ్ఛమైన మనస్సుతో దరూద్ పంపుతాడో అతనిపై అల్లాహ్ తాలా 10 సార్లు దరూద్ పంపిస్తాడు. అతని 10 స్థాయిలను పెంచుతాడు. అతని ఖాతాలో 10 సత్కార్యములను లిఖించుతాడు.

మానవుడు ఏ దుఆ చేస్తున్నాడో అతనికి అర్థమైనప్పుడే ఒక ఆవేదన భరితముగా మనస్సులో నుండి దుఆ వెలువడును. అంతేగాని కేవలం నోటితో పదాలను పలకడం ద్వారా వాటి అర్థములు, భావములు తెలియవు, పైగ ఆ దుఆ మనస్సుపై ఎలాంటి ప్రభావంను చూపదు.

అస్తఘ్‌ఫార్ యొక్క అసలైన మరియు నిజమైన అర్థమేమనగా, దేవునితో విన్నవించుకోవడం. ఏమని అనగా, మానవ బలహీనతలు బహిర్గతం కాకూడదు. అల్లాహ్‌యే మానవస్వభావానికి తన సహకారాన్ని అందిస్తూ, తమ ఆధీనంలో, తన వ్యక్తిగతంలోకి తీసుకోవాలి. ఈ వాఖ్యమును ఘఫర అనే పదం నుండి సేకరించడం జరిగింది. దీని అర్థమేమనగా కప్పిపుచ్చడం. ఈ కోణంలో ఆ అర్థమును చూసినచో అల్లాహ్ తాలా తన శక్తితో మానవుని ద్వారా బహిర్గతమయ్యే బలహీనతలను కప్పిపుచ్చుతాడు అని అర్థం.

వరుసగా ఇస్తిఘ్ఫార్ చేయడంతో అల్లాహ్ తఆలా ఆమోద గుణమును కదిలించును. తద్వారా ఇస్తిఘ్ఫార్ చేయువాడు ప్రతి పాపము నుండి రక్షించబడును. తన వైపు వచ్చేవారిని అల్లాహ్ తఆలా హత్తుకొనును. పాపములకు పాల్పడిన తర్వాత పశ్చాత్తాపమునకు గురై అతని వైపు వెళ్లిన వాని పశ్చత్తాపమును అల్లాహ్ తఆలా ఆమోదించును. పాపముల నుండి దూరముండుటకు, షైతాన్ దాడుల నుండి రక్షించుకొనుటకు అతని వైపు పరుగెత్తినచో అల్లాహ్ తఆలా అతని ఇస్తిఘ్ఫార్‌ను ఆమోదించును. అతన్ని షైతాన్ దాడుల నుండి రక్షించును.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పశ్చత్తాపము, క్షమాగుణమును వివరిస్తు ఒక చోట ఇట్లనిరి.పశ్చత్తాపము, క్షమాగుణమును నిరాకరించుట వాస్తవానికి మానవుడు తన ప్రగతి తలుపును మూసుకొనుటయే అగును. ఎందుకనగా మానవుడు స్వతహాగా సంపూర్ణుడు కాడని, పరిపూర్ణత అతనికి అవసరమని ప్రతి ఒక్కరికి స్పష్టంగా తెలిసిన విషయమే.

ఈ రోజులలో మనము అధికంగా పశ్చత్తాపమునకు గురై, ఇస్తిఘ్ఫార్ చేయవలెను. ఈ రమజాన్ మాసము దుఆల ఆమోద మాసము కూడ. దీని చివరి పది రోజులు నకరము నుండి రక్షించునట్టివి. పాపముల క్షమాపణ, పుణ్యములు చేయు అను(గహము అల్లాహ్ తఆలా ద్వారనే లభించును. మనము అల్లాహ్ తఆలాతో కలిసిపోయినచో మన ఇహ, పరలోకము రెండు చక్కబడి పోవును. ప్రస్తుతం వ్యాపిస్తున్న కరోనా మహమ్మారి నుండి కూడ సురక్షితంగా వుండుటకు చాలా దుఆలు చేయండి. ఈ ఆపద నుండి అల్లాహ్ తఆలా ప్రపంచాన్ని రక్షించుగాక! మనకు కూడ మోక్షము కలిగించుగాక! నిజమైన రీతిలో దురూద్, ఇస్తిఘ్ఫార్ చదువుటకు అల్లాహ్ తఆలా మనందరిని అను(గహించుగాక!

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 30 ఏప్రిల్ 2021, (30 షహాదత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

అల్లాహ్ తాలా అను(గహం వలన ప్రస్తుతం మనం రమజాన్ మాసంలో ప్రయాణిస్తున్నాము. రెండు రోజుల తరువాత చివరి దశకంలోకి చేరుకుంటాము. ఒకానొక సందర్భములో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా రమజాన్ మాసపు చివరి దశకంలో నరకం నుండి మోక్షాన్ని ప్రసాదిస్తాడు. (కంజులుల్ ఆమాల్, సంపుటి 8, పుట 463, హదీస్ 23668, మోససతుర్రిసాలతు బెహరూత్ 1985).

కావున మనం ఈ రోజులలో ప్రత్యేకించి మన ప్రార్థనలను మనస్ఫూర్తిగా సల్పుచూ, దరూద్ మరియు అస్తఘ్‌ఫార్‌లు చదువుతూ, ప్రాయశ్చిత్తపు దుఆలను యాచిస్తూ, అల్లాహ్ తాలా ఆరాధనల హక్కులను మరియు అతని ప్రాణుల హక్కులను చెల్లించుట వైపు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. తద్వారా మనం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుతూ, నరకం నుండి రక్షించబడిన వారమవుతాము. రమజాన్ మాసపు చివరి దశకంలో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా నడుచుకునేవారు, వారి (స) ఆదర్శమేమిటి?, వారి (స) ప్రార్థనల ప్రామాణికత ఏమిటి? అని చూసినచో హుజూర్ (స) సాధారణ రోజుల ఆరాధనల ప్రామాణికమునే వ్యక్తపర్చుటకు మన వద్ద పదాలు లేవు. అలాంటిది రమజాన్ మాసంలో హుజూర్ (స) ప్రార్థనల ప్రామాణికం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చును. ఈ ప్రామాణికములను గూర్చి హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఈ విధముగా ఉల్లేఖించారు. సాధారణ రోజులలో ఎన్నడు కనిపించని విధముగా హుజూర్ (స) అధికముగా ప్రార్థనలు చేసేవారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజల్ లైలతుల్ ఖద్ర్, బాబుల్ అమల్ ఫిల్ అష్రుల్ అవాఖిర్ రమజాన్, హదీస్ 2024).

కావున హుజూర్ (స) సల్పిన ప్రార్థనలను అంచన వేయడం కూడ మనకు సాధ్యం కాదు. అంతేగాకా హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా కూడ హుజూర్ (స) సల్పిన ప్రార్థనల ప్రామాణికములను, ప్రయత్నములను గూర్చి పూర్తి స్థాయిలో వివరించ లేకపోయారు. అయినా కూడ విశ్వాసులకు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శవంతులని, కావున మీరు వారి(స)ని అనుసరించాలని, తమ పూర్తి శక్తి సామర్థ్యములను ఖర్చు చేస్తూ మానవాళి కోసం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థిరపర్చిన ఆయా ఉన్నత ప్రమాణికాలను చేరుకొనుటకు ప్రయత్నించాలని అల్లాహ్ తాలా ఆదేశించాడు. అప్పుడే అల్లాహ్ తాలా మన దుఆలను ఆమోదిస్తాడు. ఫలితముగా ఒక విశ్వాసి అనుసరించ వలసిన మార్గము వైపు అడుగులు వేయగలము, ఆ మార్గములో ముందుకు వెళ్ళగలము. ఆ స్థాయిని ప్రతి ఒక్క విశ్వాసి సాధించుటకు ప్రయత్నించవలెను. కావున మనం ఈ రోజులలో ప్రత్యేకించి దుఆలు అధికముగా చేయవలెను.

నేటి రోజులలో ప్రత్యేకించి అహ్మదీయులు ఈ దుఆల వైపు తప్పకుండా దృష్టి సారించవలెను. కొన్ని దేశాలలో, ప్రత్యేకించి పాకిస్తాన్‌లో, ఇతర ముస్లిం దేశాలలో సాధారణముగా జమాఅత్‌కు వ్యతిరేకముగా చర్యలు చేపట్టుచున్నారు. మనకు వ్యతిరేకముగా విద్వేషపూరిత కుట్రలకు పాల్పడుచున్నారు. వారు చేస్తున్న కుట్రల నుండి అల్లాహ్ తాలాయే మనలను రక్షించునుగాకా!.శత్రువుల దుష్టత్వములు తిరిగి వారిపైనే పడునుగాకా!. అదే విధముగా రోజు రోజుకు పెరుగుతున్నటు వంటి ఈ వైరస్ బారి నుండి కూడ మనలను కాపడమని అల్లాహ్ తాలాతో ప్రత్యేకించి దుఆలు చేయవలెను.

మన అదృష్టమేమనగా, అల్లాహ్ తాలా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి

వసల్లం ద్వారా ఆ తరువాత నేటి కాలంలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడి ద్వారా కేవలం దుఆల వైపు ఆసక్తి కల్పించడమే గాకుండా, వాటిని ఆమోదింపజేసుకొను విధానాలను కూడ మనకు తెలియపర్చినాడు. దుఆలను ఆమోదింపజేసుకోవడం కోసం అల్లాహ్ తాలాను స్మరించుకుంటూ, ప్రశంసించుకుంటూ, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై తప్పకుండా దరూద్‌ను పంపవలసిఉంటుంది. లేనిచో ఆ దుఆల భూమ్యాకాశముల మధ్యలో వ్రేలాడుతుంటాయి. (జామిఅ త్తిర్మిజి, అబ్వాబుల్ వితర్, మా జాఅ ఫి ఫజలుస్వలాత్ అలన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం, హదీస్ 486).

మరల ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భములో ఈ విధముగా తెలిపారు. ఎవరైతే నాపై దరూద్‌ను పంపడం మానివేస్తరో వారు తమపై స్వర్గపు ద్వారములను మూసివేసుకున్న వారగుదురు. (సునన్ ఇబ్నే మాజా, కితాబు ఇఖామతుస్వలాత్, బాబ్ స్వలాతుల్ అలన్నబియ్యి (స) హదీస్ 908).

అదే విధముగా ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ఇలా తెల్పినారు. నాపై దరూద్‌ను పంపించండి. మీరు పంపునట్టి దరూద్‌యే స్వయముగా మీ పవిత్రతకు, మరియు ప్రగతికి కారణమవుతుంది. (కంజూలుల్ ఆమాల్, సంపుటి 1, పుట 249, కితాబుల్ అజ్‌కార్/ఖిసముల్ అఖ్వాల్, భాగం 6, కథనము 2164, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004).

మరల ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు. ఏ వ్యక్తి అయితే నాపై స్వచ్ఛమైన మనస్సుతో దరూద్ పంపుతాడో అతనిపై అల్లాహ్ తాలా 10 సార్లు దరూద్ పంపిస్తాడు. అతని 10 స్థాయిలను పెంచుతాడు. అతని ఖాతాలో 10 సత్కార్యములను లిఖించుతాడు. (కితాబుసుననుల్ కుబ్రా ల్లినిస్సాయి, సంపుటి 6, పుట 21–22, కితాబుల్ అమలుల్ యౌమ్ వ లైలతు/ సవాబు స్వలాత్ అలన్నబియ్యి (స) కథనము 9892, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1991).

ఈ కథనాల ద్వారా దరూద్ షరీఫ్ యొక్క ప్రాధాన్యత మనకు అర్థమైపోతుంది. పైగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించునట్టి మనం పైగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని, గౌరవాన్ని తెలుసుకున్నామని వాగ్దానాలు చేయునట్టి మనం దరూద్ షరీఫ్‌ను చదవకుండా ఆ స్థాయిని, గౌరవాన్ని తెలుసుకోలేము. కావున దరూద్ షరీఫ్ ప్రాధాన్యతను అర్థం చేసుకోనుట మన బాధ్యత. పదే పదే దరూద్ షరీఫ్‌ను చదువుతూ ఉండాలి. కేవలం అల్లాహ్ తాలా మన దుఆలను ఆలకించాలనే ఉద్దేశముతోనే చదవకుండా ఒక శాశ్వత పవిత్రత మన జీవిత భాగం కావాలనే ఉద్దేశంతో చదవవలెను. ఆ దరూద్ ద్వారా మనం అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారము కావలెయును. ఈ దరూద్ షరీఫ్ ద్వారా మనం మన జీవితాలను శాశ్వతముగా పవిత్రము చేసుకొనువారము కావలెయును. మనం ధార్మిక మరియు ఆధ్యాత్మిక ప్రగతిని సాధించువారము కావలెయును. అంతేగాని మేము ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడిని విశ్వసించాము అనే మన వాగ్ధానాలు కేవలం నోటి మాటలకే పరిమితం కాకూడదు. మన ఆచరణలు, మన నడవడిక, మన కదలికలు మన వాగ్దానాలకు ప్రతిరూపంగా నిలువవలెను. మనం విశ్వసించిన మసీహ్ మౌవూద్ మరియు హహ్దియే మవూద్‌ను గూర్చి ఆకాశపు దేవదూతలు కూడ "ఈ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అందరి కంటే ఎక్కువగా అభిమానిస్తున్నాడు" అని సాక్ష్యన్నిచ్చారు. (బరాహీనే అహ్మదియ్య, భాగం 4, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 598, అనుబంధం సంఖ్య 3).

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ దైవవాణులైన "సల్లి అలా ముహమ్మదిన్ వ ఆలే ముహమ్మదిన్ సయ్యిది వల్దే ఆదమ వ ఖాతమిన్నబియ్యీన్ అనగా ముహమ్మద్ మరియు ముహమ్మద్ సంతతిపై దరూద్‌ను పంపుము. వారు ఆదమ్ కుమారులకు నాయకులు, మరియు ఖాతముల్ అంబియా సల్లల్లాహు అలైహి వసల్లం "ను చర్చిస్తూ వారు (అ) ఈ విధముగా తెలిపారు. ఈ స్థాయిలన్నియు, ఈ అనుగ్రహాలు, కటాక్షములన్నియు వారి (స) దయాదక్షణ్యాలు మరియు వారి(స)ని అభిమానించడం వలనే లభించాయి. మరల ఇలా తెలిపారు. సుబ్‌హానల్లాహ్ ఈ లోకానికి నాయకులు మరియు ఏకైక గౌరవనీయుడిలో ఎంత గొప్ప స్థాయిలు ఉన్నాయో చూడండి. ఎంతటి సాన్నిహిత్యం ఉన్నదో చూడండి. వారి (స) ప్రియనేస్తం దేవుని ప్రియనేస్తంగా మారును. వారి ఒక సేవకుడు ప్రపంచానికి నాయకుడుగా నిలబడును. అనగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికపు హక్కును చెల్లించువారికి అల్లాహ్ తాలా ఎంతగా అనుగ్రహించుననగా ఒక ప్రపంచం వారి ఆధినంలో ఉండును, ప్రపంచీకులందరు వారి సేవకులమని ప్రకటించుకుంటారు. కావున నేడు ఈ ప్రపంచంలో హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్‌కు ఉన్నటు వంటి స్థాయిలు, గౌరవమర్యాదలన్నియు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికం వలన, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానించడం వలన, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై గల స్వచ్ఛమైన అభిమానం వలనే లభించాయి. ఈ అభిమానం వలనే అల్లాహ్ తాలా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో వచ్చునట్టి సామాజిక ప్రవక్తగా ప్రకటించాడు. వాస్తవానికి వీరు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మశాస్త్రమును వ్యాపింపజేయుటకు అవతరించబడ్డారు. ముందుకు కొనసాగించుటకు పంపించబడ్డారు. ఇస్లాంను వ్యాపంపజేయుటకు అవతరింపజేశారు. మరల హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. ఈ చోట నాకు గుర్తుకున్న విషయమేమనగా, ఒకరోజు రాత్రి ఈ భవధీయుడు ఎంతగా దరూద్ షరీఫ్ చదవినాడనగా వాటి ద్వారా మనస్సు, ఆత్మ రెండు పవిత్రమైనాయి. ఆ రోజు రాత్రి కలలో చూశాను. ఒక తీయటి మరియు పరిశుభ్రమైన నీటిని పోలిన తేజస్సు నీటి సంచులలో నింపబడింది. దేవదూతలు తేజస్సుతో కూడిన ఆ సంచులను ఈ భవధీయుడి ఇంట్లోకి తీసుకవచ్చారు. వారిలో ఒకరు ఇవి నీవు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపినందుకు శుభములుగా అందించబడుతున్నాయి అని తెలిపారు. అదే విధముగా మరొక అద్భుత సంఘటన కూడ గుర్తుకు వస్తున్నది. ఒకసారి నాపై దైవవాణి అవతరించినది. దాని అర్థమేమనగా, దైవదూతలు ఒక గొప్ప కార్యదీక్షతలో నిమగ్నమై ఉన్నారు. అనగా దైవ ధర్మమును పునరుద్దరింపజేయాలనే ఉత్సాహంతో ఉల్లాసంగా ఉన్నారు. కాని ఆకాశ ప్రజలలో పునరుద్దరింపజేయు వ్యక్తిని ఇంకా నిర్దేశించలేదు. అందుకే వారు సమాలోచనలో ఉన్నారు. ఆ మధ్యలోనే నేనొక స్వప్నంను చూశాను. ప్రజలు ఒక పునరుద్ధీకరుడుని కోసం అన్వేషిస్తున్నారు. ఆ క్రమంలోనే ఒక వ్యక్తి ఈ భవధీయుడి ముందుకు వచ్చి, సంజ్ఞ జేస్తూ హాజ రజులున్ యుహిబ్బొ రసూలుల్లాహ్ అనగా ఈ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అమితముగా ప్రేమిస్తున్నాడు అని అన్నాడు. ఈ వాక్యము ద్వారా తెలుయు విషయమేమనగా, ఆ పదవి కొరకు ఉన్నటు వంటి గొప్ప నిబంధన ఏమిటనగా, ధర్మ పునరుద్ధరణ కొరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అమితముగా అభిమానించడమే నిబంధన. కావున ఆ నిబంధన ఈ వ్యక్తిలో ఉన్నది అని అర్థం. (బరాహీనే అహ్మదియ్యచ భాగం 4, పుట 597–598, అనుబంధానికి అనుబంధం సంఖ్య 3)

కావున మనం ధార్మిక పునరుద్దరణ కొసం అల్లాహ్ తాలా అవతరింపజేసిన మసీహ్ మౌవూద్‌ను విశ్వసించువారము. ఇస్లాంను మరల పునరుద్దరిస్తూ, వ్యాపింపజేయు ప్రత్యేక బాధ్యతను అప్పగిస్తూ, ప్రపంచమంతటిని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము క్రిందికి తీసుకరావడం కోసం, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలోకి తీసుకరావడం కోసం అల్లాహ్ తాలా వారిని అవతరింపజేశాడు. వారు (అ) ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమైయ్యే ఆస్థాయిని పొందారు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన శిష్యుని జమాఅత్‌లో ఉన్నటు వంటి మనం, ధర్మమునకు ప్రాపంచికతపై ప్రాధాన్యత ఇస్తామని అన్ని సందర్భాలలో వాగ్దానలు చేయునట్టి మనపై ఉన్నటు వంటి కర్తవ్యము విధ్యుక్త కర్తవ్యము కదా?. ఆ పునరుద్దారకుడి సంస్థను ముందుకు తీసుకవెళ్ళుచు, తమ వాగ్దానాలను నెరవేర్చుకుంటూ, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపుతూ, ఆ మసీహ్ మౌవూద్‌కు సహాయకులుగా, సహకారులుగా నిలబడు బాధ్యతను నెరవేర్చకూడదా?. అంతేగాకా మనం ప్రపంచీకులతో కూడ మీరు ఎవరినైతే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నవూజ్ బిల్లాహ్ కించపర్చు వ్యక్తిగా భావిస్తున్నారో వాస్తవానికి వారే అందరికంటే ఎక్కువ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానించు వారని, వారే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా దరూద్ మరియు సలాంల వాస్తవికతను తెలుసుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్‌ను పంపుచున్నారని ప్రపంచీకులకు తెలియజేయాలి. అదే విధముగా సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన శిష్యుని ద్వారా ఆ దరూద్ వాస్తవికతను అర్థం చేసుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపుచున్నవారు కూడ మనమే అని తెలియజేయాలి. రమజాన్ మాసంలో కేవలం మన కోసమే దుఆలు చేసుకోకుండా ఏ విధముగా ప్రపంచములో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నామమును గొప్పగ ఉచ్చరించే విధముగా చూడాలి అని, ఏ విధముగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును ప్రపంచముపై ఎగరవేయాలని, ఏ విధముగా ప్రజలు ఆం హ్రజత్ సల్లల్లాహు

అలైహి వసల్లం శిష్యరికంలో చేరి తమ ఇహపరలోకాలను సంరక్షించుకుంటారో అని, ఏ విధముగా ప్రజలు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో చేరి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవానికి కారకులవుతారని, ఏ విధముగా ప్రజలు ఇస్లాంలో చేరి తమను తాము గర్వముగా భావిస్తారో అని ఎక్కువ చింతించు వారము కూడ మనమే కావాలి. ప్రపంచములో శాంతి సామరస్యతలను స్థిరపర్చు ధర్మము ఇస్లాం ధర్మము ఒక్కటే. ఇది భక్తుడిని భగవంతుడి వరకు చేర్చా సామార్థ్యమును కల్గియున్న ధర్మం. ఈ ధర్మము వలన నేడు కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి ప్రేమాభిమానాల వలన అల్లాహ్ తాలా ముస్లింల దుఆలను ఆలకిస్తాడు, వాటిని నెరవేరుస్తాడు. ఒకగొప్ప బాధ్యతను నేడు అహ్మదీయులకు అప్పగించడం జరిగింది. మనమే నేడు ప్రపంచానికి ఈ విషయాన్ని తెలియజేయాలి. కావున మనం ఎంతటి స్వచ్ఛతతో, శ్రద్దతో ఈ బాధ్యతను నెరవేర్చుతామో చూడాలి. అప్పుడే మనం అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలను, బహుమానములను పొందు వారలము అవుతాము. ఒకవేళ మనం నిశ్చయముగా ప్రళయ దినము వరకు ఈ అనుగ్రహాలను, బహుమానములను పొందాలని భావించినచో మనం వ్యక్తిగతంగా, సామూహికముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపవలెను. మనం ప్రతిరోజు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ మరియు సలాంలు పంపుతూ ఉండాలి. ఒకవేళ మనం ఈ విధానాన్ని అవలంభించినచో శత్రువుల ఎత్తుగడలు, వారి కుతంత్రాలు, వారి దాడులు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నిర్వీర్యమవడంను చూడగలము. అల్లాహ్ తాలా ఏ విధముగా శత్రువులను మట్టుపెట్టునో చూచెదము. ఆధ్యాత్మిక పరంగా కూడ మనం మరియు మన సంతానం అభ్యుదయాన్ని పొందడంను చూస్తుంటాము. ఆపై మనం మన వ్యక్తిగత దుఆల ఆమోదిత ఫలముల మరియు సామూహిక దుఆల ఆమోదిత ఫలముల సంకేతాలను కూడ చూడగలము. ఈ విషయం ఎన్నడు కూడ అసత్యం కాదు. ఎందుకనగా అల్లాహ్ తాలా సందేశహరుడు మనకు ఈ విషయంలో పూచికత్తును ఇచ్చారు. అదేమనగా అల్లాహ్‌తాలాను కొనియాడుతూ, నాపై దరూద్ పంపినచో ఆ దరూద్ మీ అవసరాలను తీర్చు దుఆగా మారుతుందని తెలిపారు. కాని నిబంధన ఏమిటనగా, మనస్ఫూర్తిగా, స్వచ్ఛమైన మనస్సుతో పంపవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని గౌరవాన్ని పెంపొందిచాలనే ఒక తపన ఉండాలి. ఇందుకోసం అల్లాహ్ తాలాతో దుఆలు చేస్తుండాలి. ఇందుకు మనకు ఆయా అంశాలకు చెందిన సరైన అవగాహన ఉన్నప్పుడే అది మనకు సాధ్యమవుతుంది.

ఈ ఆంశంను గూర్చి సంక్షిప్తముగా మీకు తెలిపెదను. మానవుడు ఏ దుఆ చేస్తున్నాడో అతనికి అర్ధమైనప్పుడే ఒక ఆవేధన భరితముగా మనస్సులో నుండి దుఆ వెలువడును. అంతేగాని కేవలం నోటితో పదాలను పలకడం ద్వారా వాటి అర్ధములు, భావములు తెలియవు, పైగ ఆ దుఆ మనస్సుపై ఎలాంటి ప్రభావంను చూపదు. ఒకవేళ మనస్సు ప్రభావితం కానిచో దుఆ చేయునప్పుడు ఉత్సాహం, ఉద్వేకములు జనించవు. కావున దుఆలో ఏమి అడుగుతున్నాడో, ఎందుకు అడుగుతున్నాడో తెలిసినప్పుడే ఆ దుఆ అతని మనస్సుపై ప్రభావాన్ని చూపుతుంది. లక్షలో, కోట్లలో ప్రజలు తమ నోటి వెంట దరూద్ పదాలను ఉచ్చరిస్తూ ఉంటారు. కాని వారికి దాని అర్ధమేమిటో, దరూద్ పంపడం వలన కల్గు ప్రయోజనం ఏమిటో, దాని ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందో? కూడ సరిగా వారికి తెలియదు. ఈ అంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు తెల్పిన విషయాలను సంక్షిప్తముగా మీ ముందు ఇక్కడ ప్రస్తావించెదను. వారు ఇలా తెల్పుచున్నారు.

దరూద్‌లో అల్లాహుమ్మ సల్లె అలా అనే పదాన్ని ముందుగా, అల్లాహుమ్మ బారిక్ అలా అనే పదాన్ని తరువాత నిర్ధేశించడం జరిగింది. దీనిలోని ఆంతర్యమేమనగా, స్వలాత్ అనగా దుఆ. కావున అల్లాహుమ్మ సల్లె అలా యొక్క భావమేమనగా, ఓ అల్లాహ్ ! నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు దుఆ చేయుము. దుఆ చేయువారు రెండు రకాలుగా ఉంటారు. ఒకరు వారి వద్ద ఏమి ఉండదు, ఇతరులను అడుగుతుంటారు. రెండవ వారు స్వయం ప్రతిపత్తి గలవారు, ఇతరులకు అనుగ్రహించు సామర్థ్యం ఉన్నవారు. ఎప్పుడైతే మనం ఓ అల్లాహ్ నీవు దుఆ చేయుము అని అంటామో దాని అర్ధమేమనగా, అల్లాహ్ తాలా తన ప్రాణులను, సృష్టించిన సృష్టిని అనగా గాలి, నీరు, నేల, పర్వతాలు మొ॥నవి అన్నింటితో మీరు నా దాసునికి సహకరించండి అని ఆదేశిస్తాడు. కావున అల్లాహుమ్మ సల్లె యొక్క భావమేమనగా, ఓ అల్లాహ్! నీవు ప్రతి సత్కార్యము, ప్రతి ప్రయోజనం, అదే విధముగా ప్రపంచములో ఉన్నటు వంటి ప్రతి వస్తువు మరియు భూమ్యాకాశముల ప్రయోజనంను తమ ప్రవక్త కొరకు కేటాయించుము. ఆపై వారికి గౌరవాన్ని, వైభవాన్ని ప్రసాదించుము. అప్పుడు చూడండి. అల్లాహ్ తాలా ఇందుకు సిద్ధమైనచో అంతకు మించి మరొకటి ఏమియు ఉండదు. అల్లాహ్ తాలా ఏమి కోరుకుంటున్నాడో అనే విషయాన్ని కూడ మనం అర్థం చేసుకోలేము. కావున మనం చేయవలసిన దుఆ ఏమిటనగా, ఓ అల్లాహ్! నీ దృష్టిలో అన్నిటికంటే ఎక్కువ గౌరవ మర్యాదలు ఏవైతో ఉన్నాయో వాటన్నింటిని నీవు అనుగ్రహించుము. అల్లాహుమ్మ బారిక్ అర్థమేమనగా, ఓ అల్లాహ్! నీవు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు నీ అనుగ్రహలను, కరుణలను, బహుమానములను ఎంతగా హెచ్చించుమనగా, సకల లోకాల అనుగ్రహాలు, కరుణలు వారిపై కురుస్తుండాలి. ముందుగా అల్లాహ్ తాలా కోరుకునంతగా అనుగ్రహించును. ఏమి కోరుకుంటున్నాడో దానిని మనం అంచన వేయలేము. ఆపై వాటిలో ఎంతటి వృద్ధిని ప్రసాదించుననగా వాటిని పెంచుతూనే పోవును. ఇక వటినైతే మనం ఊహించుకోలేము కూడ. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఇవన్ని అనగా దుఆలు, అనుగ్రహాలు కురుస్తున్నప్పుడు వాటి స్థిరత్వం కొరకు మనం దుఆలు చేయవలెయును. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజం కొరకు చేసిన దుఆల నుండి మనం ప్రయోజనం పొందగలము. మన మనస్సు ఆవేధన చెందుతూ, హుజూర్ (స) ధర్మ వైభమునకు పాటుపడినచో, ప్రపంచము మొత్తం వారి (స)ఆదిఫత్యం కొనసాగాలని దుఆ చేసినచో అల్లాహ్ తాలా మనకు కూడ ఆయా దుఆల ప్రతిఫలములను ఇచ్చును. మనకు కూడ దరూద్ ప్రయోజనాలను చేకూర్చును. ఎందుకనగా సమాజం కొరకు దుఆలు చేయబడ్డాయి. మనం నాటిన ప్రతి విత్తనం నుండి కొంత మేరకు ప్రతిఫలములను కూడ మనం పొందగలము. ఎందుకనగా సల్లె అనునది ఒక విత్తనంను పోలి ఉండును, బారిక్ అనునది ఫలమును పోలి ఉండును. (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 7, పుట 77-78)

కాని ఇందుకు నిబంధన ఏమిటనగా, స్వచ్ఛమైన మనస్సుతో, దృఢ సంకల్పంతో ఇవన్నియు జరుగవలెయును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పించిన బోధనలకు అనుగుణముగా నడుచుకోవలెను. దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించుట వైపు ప్రత్యేక శ్రద్ధ ఉండవలెను. నిజమైన వారసుల హక్కులను మనం నెరవేర్చవలెను. అంతేగాని ఒకవైపు అల్లాహ్ తాలా అతని ప్రవక్త నామముతో దౌర్జన్యం చేస్తూ, మరోవైపు దరూద్‌ను పంపుతూ దరూద్ పంపువారికి లభించు ఫలములను పొందెదము అని భావించడం సరికాదు. చట్టాన్ని దిక్కరిస్తు, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ, మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానులము, వారి (స)పై దరూద్ మరియు సలాంలు పంపువారము. కావున మమ్ములను ఏమి అనకూడదని వాదిస్తూ, ధర్నాలతో రోడ్లను మూసివేస్తూ, రోగులు ఆసుపత్రికి చేరకుండ అడ్డుకుంటూ మేము అల్లాహ్ మరియు అతని ప్రవక్త పేరున ఇవన్ని చేస్తున్నాము కావున ఇవి సరైన చర్యలే అని వాదించడం సమంజసం కాదు. ఇలాంటి చర్యలన్ని అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను తిరస్కరించడమే అవుతుంది, పూర్తి స్థాయిలో వ్యతిరేకించడమే అవుతుంది. ఇందుకు అల్లాహ్ తాలా ఏ మాత్రం అనుమతించలేదు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించలేదు. ఇలాంటి వారి దరూద్ ఎలాంటి లాభాన్ని చేకూర్చదు. ఇలాంటి చర్యలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని గౌరవాన్ని పెంచడానికి కాకుండా తగ్గించడానికి చేయునట్టి విద్వేశపూరిత చర్యలుగా చెప్పుకోవచ్చును. ఇస్లాంకు తలవంపులు ఆపాదించు ప్రయత్నాలని చెప్పవచ్చును. అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నామముపై చేయునట్టి దౌర్జన్యాలకు ప్రతిఫలముగా అల్లాహ్ కఠినముగా శిక్షించుననే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

కావున దరూద్ యొక్క వాస్తవమును నేడు ప్రపంచానికి ఎవరైన తెల్పదలచినచో అది కేవలం అహ్మదీయులు మాత్రమే. కావున ఈ రమజాన్ మాసంలో ఎక్కడైతే దరూద్ పఠనం వైపు అధిక శ్రద్దను కనబర్చుతామో అక్కడే తమలో కూడ పవిత్రమైన మార్పును కల్పించుకొనుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించుకోవాలి. ఇది దరూద్ ఆమోధం పొందుటకు తప్పని సరి. ఒకవేళ ఈ దరూద్ ఆమోదం పొందినచో దాని వలన అట్టి వ్యక్తికే ప్రయోజనం చేకూరును. అతని దుఆలే ఆమోదించబడుతాయి. అతని ఆధ్యాత్మిక పరిస్థితులు మెరుగుపడుతాయి. ప్రవక్త ప్రేమలో నిజమైన ప్రగతిని సాధించి దేవుని యొక్క నిజమైన సాన్నిహిత్యాన్ని అందుకొనును. ఆ స్వచ్ఛమైన దరూద్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరుకొని వారి సమాజ అభివృద్ధికి దొహదపడుటకు కారణమవుతుంది. దరూద్ షరీఫ్ ప్రాధాన్యత ఈ విషయం ద్వారా ఇంకా మనకు అర్ధమవుతుంది. అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో

కూడ విశ్వాసులకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపమని ఆదేశించాడు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

ఇన్నల్లాహా వ మలాఇకతహు యుసల్లునా అలన్నబియ్యి యా అయ్యుహల్లజీన ఆమను సల్లూ అలైహి వసల్లిము తస్‌లీమా. (అహ్‌జాబ్:57).

కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపు విషయంలో ఎంతటి ప్రాధాన్యత ఉన్నదనగా, అల్లాహ్ తాలా మరియు అతని దేవదూతలు రసూలుల్లాహ్ పై దరూద్ పంపుతున్నారు. కావున ఇక్కడ అల్లాహ్ తాలా దుఆ ఏమిటి అనే విషయం ఇంకా స్పష్టముగా అర్థమవుచున్నది. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు హుజూర్ (స) స్థాయిని పెంచుతూనే ఉంటాడు. వారి (స) గౌరవం మరియు వైభవాన్ని స్థిరపర్చుటకు తగిన ఏర్పాట్లు కూడ ఎల్లప్పుడు చేస్తూనే ఉంటాడు. నేటి కాలంలో అల్లాహ్ తాలా ఈ బాధ్యతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌కు అప్పగించాడు. కావున అల్లాహ్ యొక్క ఈ ఆదేశాన్ని వాస్తవమైన విధానంలో అనుసరిస్తూ, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ పంపవలెను. ఫలితముగా మీరు అల్లాహ్ తాలా అనుగ్రహానికి వారసులవుతారు. మరోవైపు దేవదూతల దుఆల అనుగ్రహానికి కూడ మీరు అర్హులవుతారు. ఎందుకనగా ఎప్పుడైతే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవ దూతలు దరూద్‌ను పంపుతారో వారి అనుగ్రహాలు హుజూర్ (స) స్వచ్ఛమైన సమాజానికి, సమాజీకులకు అందుతాయి. ఈ అనుగ్రహాలు మనకు చేకూరినప్పుడు మన కృతజ్ఞత భావమేమనగా మనం ఇంతకంటే ఎక్కువగా దరూద్ పంపువారలము కావలెయును. ఈ దరూద్ మరియు కృతజ్ఞత భావాలు ఎన్నడు అంతం కాని పరంపర. కావున ఇవి ఒక స్వచ్ఛమైన విశ్వాసికి ఎల్లప్పుడు ప్రయోజనాన్ని చేకూర్చుతూనే ఉంటాయి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఒక చోట ఈ విధముగా తెల్పుచున్నారు:

మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛత, స్వాభిమానాలను చూడండి. వారు అన్ని రకాల చెడు ప్రోత్సహాలను ఎదురించారు. రకరకాల కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయినా కూడ వాటిని ఏ మాత్రం లెక్కచేయలేదు. ఈ స్వచ్ఛత, స్వాభిమానాల వలనే అల్లాహ్ తాలా వారిని చాలా గొప్పగా సత్కరించాడు. అందుకోసమే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. ఇన్నల్లాహా వ మలాఇకతహు యుసల్లునా అలన్నబియ్యి యా అయ్యుహల్లజీన ఆమను సల్లూ అలైహి వసల్లిము తస్‌లీమా. (అహ్‌జాబ్:57) ......అనగా అల్లాహ్ మరియు దేవదూతలందరు రసూలుల్లాహ్ పై దరూద్‌ను పంపుతారు. ఓ విశ్వాసులారా! మీరుకూడ దైవ ప్రవక్తపై దరూద్‌ను పంపుడు. ఈ సూక్తి ద్వారా తెలియునదేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణలు ఎంత గొప్పగా ఉండేవనగా, అల్లాహ్ తాలాయే స్వయముగా వాటిని ప్రశంసించుటకు వాటిని తెలియపర్చుటకు ఎలాంటి ప్రత్యేక నూతన పదాలను ఉపయోగించలేదు. పదాలు దొరుకుతాయి. కాని అల్లాహ్‌యే ఉపయోగించలేదు. అనగా హుజూర్ (స) సత్కార్యముల ప్రశంసలు అసాధారణమైనవి. వాటిని ఊహించుకోవడం కూడ అసాధ్యము. ఊహకందని స్థాయిని కల్గియున్నాయి. ఇలాంటి సూక్తిని మరే ప్రవక్త వైభవం కోసం ప్రత్యేకించలేదు. హుజూర్ (స) ఆంతరంగికములో అంతటి స్వచ్ఛత, స్వాభిమానలు గలవు. వారి (స) ఆచరణలు దేవుని దృష్టిలో ఎంతగా ఆమోదం పొందాయనగా, ఇక ముందు ప్రజలు కృతజ్ఞత భావంతో దరూద్ పంపాలి అనే ఆదేశాన్ని అల్లాహ్ తాలా చిరకాలం వరకు ఆదేశించాడు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 37-38)

మొత్తానికి ఈ కృతజ్ఞత భావము చివరికి మనకే ప్రయోజనమును చేకూర్చును. అల్లాహ్ తాలా మనకు ఈ రమజాన్ మాసంలో మరియు రమజాన్ తరువాత కూడ ఎల్లప్పుడు దరూద్ ప్రాధాన్యతను అర్థం చేసుకొంటూ దరూద్‌ను పంపుటకు అనుగ్రహాన్ని కల్పించుగాకా!.

అల్లాహుమ్మ సల్లె అలా ముహమ్మదిన్ వ అల ఆలే ముహమ్మదిన్ కమా సల్లయిత అలా ఇబ్రాహీమ వ అలా ఆలే ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారక్ అల ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమా వ అలా ఆలే ఇబ్రాహీమా ఇన్నక హమీదుమ్మజీద్.

ఇప్పుడు నేను ప్రత్యేకించి మీకు శ్రద్ధ చూపించునట్టి రెండవ అంశం అస్తాఘ్‌ఫార్. అస్తఘ్‌ఫిరుల్లాహి రబ్బి మిన్‌కుల్లి జన్‌బిన్ వ అతూబు ఇలైహి అనేది ఒక దుఆ. అనగా నేను అల్లాహ్ తాలాతో నా పాపాములన్నింటి నుండి క్షమాపణలు కోరుకుంటున్నాను. అతడే నా సంరక్షకుడు. కావున నేను అతని వైపు ప్రాయశ్చిత్తంతో మోకరిల్లుతున్నాను. ఇది చాలా ముఖ్యమైన దుఆ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దుఆను గూర్చి ఒక చోట ఇలా తెల్పుచున్నారు.

అస్తఘ్‌ఫార్ యొక్క అసలైన మరియు నిజమైన అర్థమేమనగా, దేవునితో విన్నవించుకోవడం. ఏమని అనగా, మానవ బలహీనతలు బహిర్గతం కాకూడదు. అల్లాహ్‌యే మానవస్వభావానికి తన సహకారాన్ని అందిస్తూ, తమ ఆధీనంలో, తన వ్యక్తిగతంలోకి తీసుకోవాలి. ఈ వాఖ్యమును ఘఫర అనే పదం నుండి సేకరించడం జరిగింది. దీని అర్థమేమనగా కప్పిపుచ్చడం. ఈ కోణంలో ఆ అర్థమును చూసినచో అల్లాహ్ తాలా తన శక్తితో మానవుని ద్వారా బహిర్గతమయ్యే బలహీనతలను కప్పిపుచ్చుతాడు అని అర్థం. ఇదియే గాకుండా సాధారణ ప్రజానికి ఈ పద భావము మిక్కిలి విశృతం చేయబడింది.అర్థాన్ని వివరించడం జరిగింది.అదేమనగా జరిగి పోయిన పాపములను అల్లాహ్ తాలా కప్పిపుచ్చును. కాని అసలైన మరియు నిజమైన అర్థమేమనగా, అల్లాహ్ తాలా తన దైవ శక్తితో ప్రాయశ్చిత్తం చేసుకొను వ్యక్తిని మానవ బలహీనతల నుండి కాపాడును. తన శక్తితో బలాన్ని చేకూర్చును. తన జ్ఞానంతో బుద్ధిని ప్రసాదించును. తన తేజస్సును, తెలివిని అనుగ్రహించును. ఎందుకనగా అల్లాహ్ తాలా మానవుడిని సృష్టించి వదిలి వేయలేదు. అతడు ఏ విధముగానైతే మానవుడిని సృష్టించాడో అదే విధముగా అతని అంతర్గత, బహిర్గత శక్తి సామర్థ్యములను కూడ సృష్టించాడు. అదే విధముగా అతడు మానవ సుస్థిరతను కోరుకొనువాడు. అనగా అతడు సృష్టించిన వాటికి అతడే ఒక ప్రత్యేక చేయుతను అందించి వాటిని సంరక్షించును, కాపాడును. మరల ఇలా తెలిపారు. దేవుని ఒక నామము ఖయ్యూమ్ అయినప్పుడు అనగా చేయుతను అందిస్తూ ప్రాణులను సంరక్షించువాడు అని అర్థం. కావున మానవుడు దేవుని ఖాలిఖియ్యత్ అనే లక్షణం వలన జన్మించినందున అతడు తన జన్మత వచ్చిన రూపురేఖలను, గుణగణాలను చెరిగిపోకుండా దేవుని ఖయ్యూమియత్ సుగుణం ద్వారా కాపాడుకోవడం మానవునికి తప్పనిసరి. మానవుని కొరకు ఇదొక స్వాభావిక అవసరం. అందుకే అతనికి ఇస్తాఘ్‌ఫార్ చేసుకోవాలని ఆదేశించడమైనది. ఈ విషయంను గూర్చి ఖుర్‌ఆన్ షరీఫ్‌లో కూడ ఒక సూచన ప్రాయం గలదు. అదేమనగా అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూమ్. (బఖ్రాహ్:256) కావున అతడు ఖాలిఖ్ మరియు ఖయ్యూమ్ అని అర్థం. మానవుడు జన్మించ బడినప్పుడు ఖాలిఖియ్యత్ బాధ్యత పూర్తి అయినది. కాని ఖయ్యూమియత్ బాధ్యత ఎల్లప్పటికి ఉండును. అందుకే ఎల్లప్పుడు అస్తాఘ్‌ఫార్‌లు చేసుకుంటూఉండాలి. తమస్థితిగతులు చెరిగిపోకుండా కాపాడు కోవడం కోసం దేవుని లక్షణమైన ఖయ్యూమియ్యత్‌తో పని తీసుకోవడం కోసం ఎల్లప్పుడు మానవుడు అస్తాఘ్‌ఫార్‌లు చేస్తుండాలి. మొత్తానికి దేవుని ప్రతి లక్షణము కొరకు ఒక అనుగ్రహం గలదు. ఇస్తాఘ్‌ఫార్ ఖయ్యూమియ్యత్ లక్షణ అనుగ్రహాన్ని పొందడానికి ఉపయోగపడుతుంది. ఈ విషయాన్నే ఫాతిహా అధ్యాయంలో కూడ అనగా ఇయ్యాక నఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ అని పేర్కొనడం జరిగింది. అనగా మేము నిన్నే ఆరాధిస్తాము, మరియు నీ ఖయ్యూమియత్ మరియు రబూబియ్యత్‌లు ఎల్లప్పుడు మాకు సహకరించాలని, మమ్ములను త్రప్పుదోవల నుండి కాపాడాలని నీ సహాయాన్ని కోరుకుంటున్నాము. తద్వారా బలహీనతలు బహిర్గతమయ్యి ప్రార్థనలు చేయకుండా మిగిలిపోకూడదు.

(అస్మతే అంబియా (అ), రుహానీ ఖజాయిన్ సంపుటి 18, పుట 671-672)

కావున ప్రార్థనలు సలుపుటకు, షైతాన్ దాడుల నుండి రక్షించుకొనుటకు, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుటకు ఇస్తిఘ్ఫార్ ఎంతో ముఖ్యమైన విషయము. ఏదైనా పాపము చేసినప్పుడే ఇస్తిఘ్ఫార్ చేయాలనే ఆలోచన పొరపాటు. నిస్సందేహంగా అప్పుడు కూడా ఇస్తిఘ్ఫార్, పశ్చత్తాపము చాలా అవసరమే. ఎందుకనగా పాపముల నుండి దూరముండుటకు, గత పాపములు క్షమించబడుటకు, భవిష్యత్తులో పాపముల నుండి దూరముండుటకు, అల్లాహ్ తఆలా రక్షించుటకు అల్లాహ్ తఆలా సహాయము చాలా అవసరమే. అది ఇస్తిఘ్ఫార్ ద్వారా లభించును. పాపములకు పాల్పడినప్పుడు, పాల్పడనప్పుడు అనగా రెండు పరిస్థితులలో ఇస్తిఘ్ఫార్ ఎంతో అనివార్యము. షైతాన్ మన మార్గములో నిలిచివున్నాడు. మానవుడు తన ప్రయత్నములతో దాని నుండి తప్పించుకోలేడు. నేను నా కృషితో షైతాన్ నుండి తప్పించుకోగలనని మానవుడు భావించినచో అది సాధ్యము కాదు. అల్లాహ్ తఆలాతో సహాయము యాచించుటయే ఏకైక మార్గము. నా సహాయము పొందుటకు, నా సహాయము ఆశించుటకు అధికంగా ఇస్తిఘ్ఫార్ చదవాలని అల్లాహ్ తఆలా సూచించెను. భవిష్యత్తులో షైతాన్ దాడుల నుండి సురక్షితంగా వుండుటకు, గత పాపముల క్షమాపణకు ఇదే కారణమగును. మానవుడు బలహీనుడైనందున ఇస్తిఘ్ఫార్ చాలా అవసరము. ఎందుకనగా ఇస్తిఘ్ఫార్ శక్తినిచ్చును. మానవ పొరపాట్ల నుండి తప్పించుకొనుటకు, షైతాన్ దాడుల నుండి రక్షించుకొనుటకు ఇస్తిఘ్ఫార్

బలము ఇచ్చును. కనుక వరుసగా ఇస్తిగ్ఫార్ చేయడంతో అల్లాహ్ తఆలా ఆమోద గుణమును కదిలించును. తద్వారా ఇస్తిగ్ఫార్ చేయువాడు ప్రతి పాపము నుండి రక్షించబడును. తన వైపు వచ్చేవారిని అల్లాహ్ తఆలా హత్తుకొనును. పాపములకు పాల్పడిన తర్వాత పశ్చాత్తాపమునకు గురై అతని వైపు వెళ్లిన వాని పశ్చత్తాపమును అల్లాహ్ తఆలా ఆమోదించును. పాపముల నుండి దూరముండుటకు, షైతాన్ దాడుల నుండి రక్షించుకొనుటకు అతని వైపు పరుగెత్తినచో అల్లాహ్ తఆలా అతని ఇస్తిగ్ఫార్‌ను ఆమోదించును. అతన్ని షైతాన్ దాడుల నుండి రక్షించును. అల్లాహ్ తఆలా కరుణ, క్షమాగుణము ఎంత విశాలముగా వున్నదో తెలుపుతు ఇది అన్నిటిని ఆవహించివున్నదని అల్లాహ్ తఆలా తెలిపెను. దీని గురించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తెలిపారు. ఒక వ్యక్తి సంఘటనను వినిపించారు. అతడు 99 హ్యతలకు పాల్పడెను. తుదకు పశ్చత్తాపమునకు గురయ్యెను. పశ్చత్తాప ఆలోచన కలిగినందున అతడొక విద్యావంతుని వద్దకు వెళ్లి అతణ్ణి పశ్చత్తాపము గురించి ప్రశ్నించెను. ఇన్ని పాపములు చేశావు, ఇన్ని హత్యలు చేశావు. నివ్వు ఎలా క్షమించబడుతావని అతడు తిరిగి ప్రశ్నించెను. కావున ఆ వ్యక్తి ఆ విద్యావంతుణ్ణి కూడ హత్య చేసెను. ఇలా మొత్తం వంద హత్యలయ్యెను. వంద హత్యలు చేసిన తర్వాత కూడా అతనికి మరల పశ్చత్తాపము గుర్తుకొచ్చెను. తదనంతరం మరొక పెద్ద విద్యావంతుని వద్దకు చేరుకొని, ప్రశ్నించెను. పశ్చత్తాప ద్వారము ఎల్లప్పుడు తెరిచే వున్నదని అల్లాహ్ తఆలా సూచించెనని అతడు తెలిపెను. నువ్వు నిజంగానే పశ్చత్తాపము చేయదలచినచో ఫలానా ప్రాంతానికి వెళ్లిపొమ్ము. అక్కడ ప్రజలు అల్లాహ్ తఆలా ప్రార్ధనలో నిమగ్నమై వుంటారు, ధార్మిక సేవలందిస్తారు. నువ్వు వారిలో చేరిపో. కాని తిరిగి ఈ ప్రాంతానికి రాకూడదని గట్టిగా గుర్తుంచుకో. గత సంప్రదింపులు, పాపమునకు కారణమగు మార్గములన్నిటిని వీడుటయే స్వచ్ఛమైన పశ్చత్తాపము. తిరిగి పాత ప్రాంతానికి రాకపోవడమే స్వచ్ఛమైన పశ్చత్తాపము అనబడును. కావున అతడు అటు వైపు బయలు దేరెను. అర్ధ ప్రయాణము చేసిన తర్వాత మరణము వచ్చెను. మరణించిన తర్వాత కరుణ, శిక్ష దేవదూతలు వచ్చి పరస్పరం మేము ఇతణ్ణి తీసుకెళ్తామని కలహించుకోసాగిరి. ఇతడు పశ్చత్తాపమునకు గురైనాడు. కావున ఇతడు స్వర్గమునకు వెళ్లునని కరుణ దేవదూత వాదించెను. ఇతడు గతములో ఎలాంటి పుణ్యము చేయలేదు, ఏ సత్కార్యము చేయలేదు, కనుక ఇతడెలా స్వర్గములో ప్రవేశించునని, ఇది సాధ్యము కాదని శిక్ష దేవదూత వాదించెను. ఇంతలోనే మూడవ దేవదూత వచ్చెను. ఇలా తీర్పుకు న్యాయమూర్తి ఏర్పడెను. ఏ ప్రాంతము నుండి ఇతడు వస్తున్నాడో, ఎటు వైపు ఇతడు వెళ్తున్నాడో రెండింటి దూరమును కొలవండి. ఏ ప్రాంతమునకు అతడు దగ్గరగా వుండెనో అటు వైపు అతణ్ణి తీసుకెళ్లండని అతడు చెప్పెను. వారు దూరమును కొలవగా ఏ ప్రాంతమునకు అతడు వెళ్తుండెనో అది దగ్గరగా కనిపించెను. కావున అతడు పాపముల నుండి పశ్చత్తాపము పడుటకు, సత్కార్యములు చేయుటకు అతణ్ణి కరుణ దేవదూతలు స్వర్గమునకు తీసుకెళ్లిరి. (సహీ ముస్లిం కితాబుల్ తౌబహ్, బాబ్ ఖౌలుత్తౌబల్ ఖితాల్, .. హదీస్ 7008)

క్షమించుటకు అల్లాహ్ తఆలా ఇట్లు ఏర్పాట్లు చేసెను. అతి క్రూరుడైన హంతకుడు ఆరోగ్యముగా వుండగానే పశ్చత్తాపమునకు గురైనందున అతని క్షమాపణకు అల్లాహ్ తఆలా ఏర్పాట్లు చేసెను. అల్లాహ్ తఆలా ఎంత వరకు క్షమించునని నేడు పిల్లలు, నవయువకులు కూడ ప్రశ్నిస్తుంటారు. కావున ఈ హదీసుతో స్పష్టముగా తెలియనదేమనగా నేను పశ్చత్తాపమును ఆమోదిస్తాను, నా కరుణ చాలా విశాలమైనది, హద్దులు లేనిది, కాని మానవుడు స్వచ్ఛమైన పశ్చత్తాపమునకు పాల్పడవలెననే నిబంధన గలదని అల్లాహ్ తఆలా సూచించెను. మరొక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా తన దాసుని పశ్చత్తాపముతో ఎంత ఆనందపడుననగా అడవిలో తను పోగొట్టుకున్న ఒంటె లభించిన వ్యక్తి కూడ అంత ఆనందపడదు. (సహీ బుఖారి, కితాబుల్ ద్దావత్, బాబుత్తౌబహ్, హదీస్ 6309)

అల్లాహ్ తఆలా వైపు ఎవరు అడుగులు వేస్తారో వారి వైపు అల్లాహ్ తఆలా కూడ వచ్చును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకా ఇట్లనిరి. (అల్లాహ్ తాలా ఇలా తెలిపాడు) ఎవరైనా ఒక మూరెడు నా వైపు వచ్చినచో నేను రెండు మూరెలు అతని వైపు వస్తాను. అతడు నడుచుకుంటూ నా వైపు వచ్చినచో నేను పరుగెత్తుకుంటూ వస్తాను. (సహీ బుఖారి కితాబుత్తౌహిద్, .. హదీస్ 7405).

కావున తమను తాము పాపముల నుండి రక్షించుకొనుటకు, తమ పాపముల క్షమాపణ కొరకు కూడ మనము అల్లాహ్ తఆలా దగ్గరకు రావలెను. నరకము నుండి విముక్తి పొందండి. ఈ మాసమును అల్లాహ్ తఆలా ప్రత్యేకంగా మనకు ఇందు కొరకే ప్రసాదించెను. దీనితో ప్రయోజనము పొందండి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పశ్చత్తాపము, క్షమాగుణమును వివరిస్తు ఒక చోట ఇట్లనిరి.పశ్చత్తాపము, క్షమాగుణమును నిరాకరించుట వాస్తవానికి మానవుడు తన ప్రగతి తలుపును మూసుకొనుటయే అగును. ఎందుకనగా మానవుడు స్వతహాగా సంపూర్ణుడు కాడని, పరిపూర్ణత అతనికి అవసరమని ప్రతి ఒక్కరికి స్పష్టంగా తెలిసిన విషయమే. అతడు బాహ్య రూపంలో జన్మించిన తర్వాత క్రమేణ తన అవగాహనను పెంచుకొంటాడు. మొదట్లోనే విద్యావంతుడు, గొప్పవానిగా పుట్టడు. ఇంకా అతడు పుట్టిన తర్వాత తెలివి తేటలు వచ్చినప్పుడు అతని స్థితి ప్రవర్తనపరంగా చాలా దిగజారి వుండును. బాలల పరిస్థితులను ఎవరైనా గమనించినచో చిన్న చిన్న వివాదము ఏర్పడినప్పుడు ఇతర పిల్లలను కొట్టుటకు, తరచుగా వారు తమ మాటలలో అబద్ధము చెప్పుట, ఇతర పిల్లలను దూషించు అలవాటు కలిగివుందురని స్పష్టమగును. కొందరికి దొంగతనము, చాడీలుచెప్పు, అసూయ, పిసినారితనం వంటి అలవాట్లు వుండును. యవ్వన మైకము ఉద్రేకించినప్పుడు నేరములను ప్రోత్సహించు మనసు వారి తలకెక్కును. స్పష్టమైన రీతిలో నేరములు, పాపములైన పనికిమాలిన, చెప్పుకోలేని పనులకు వారు పాల్పడుతుంటారు. సారాంశమేమనగా మానవులలో అధికుల ఆరంభ జీవితము తప్పుల తడకగా వుంటుంది. సత్యస్వభావికుడైన మానవుడు జీవిత ఆరంభ తీవ్ర వరద నుండి బయట పడినప్పుడు దేవుని వైపు దృష్టి సారించును. నిజమైన పశ్చత్తాపమునకు గురై నిషేధిత పనుల నుండి దూరముండును. తన స్వభావమును పవిత్రీకరించుటకు చింతిస్తుండును. సాధారణంగా ఇవి మానవ జీవిత చరిత్ర సంఘటనలు. వీటిని మానవుడు అధిగమించాల్సిన అవసరముంటుంది. పశ్చత్తాపము ఆమోదించబడదు అనే విషయమే నిజమైనచో ఎవరికి మోక్షము ప్రసాదించాలనే ఉద్దేశము అల్లాహ్‌కు లేనే లేదని రుజువగును. (చష్మయే మాఅరుఫత్, రుహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 192-193).

మరల వారిట్లనిరి. గుర్తుంచుకోండి. అల్లాహ్ తఆలా ఉద్దేశమే లేకపోవడం సాధ్యము కాదు. ఎందుకనగా నేను మోక్షము ఇవ్వదలచినానని అల్లాహ్ తఆలా స్వయంగా తెలుపుతాడు.

అనంతరం వారిట్లనిరి. తిరిగి వచ్చుటను (తౌబహ్) అనగా పశ్చత్తాపము అంటారని గుర్తుంచుకోగలరు. అందుకే పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా పేరు కూడ తవ్వాబ్ అనగా చాలా తిరిగి వచ్చేవాడని తెలుపబడెను. దీని భావమేమనగా మానవుడు పాపముల నుండి దూరమై సదుద్దేశముతో అల్లాహ్ తఆలా వైపు వచ్చినప్పుడు అల్లాహ్ తఆలా కూడ అతని కంటే ఎక్కువ వేగముతో అతని వైపు వస్తాడు. ఈ విషయము ప్రకృతి పరంగా సరైనదే. ఎందుకనగా అల్లాహ్ తఆలా మానవుని స్వభావములో ఈ విశిష్టతను కల్పించెను. అనగా ఒక వ్యక్తి మనస్ఫూర్తిగా మరొక మానవుని వైపు మళ్లినప్పుడు అతని హృదయము కూడ కొంత వరకు మెత్తబడును. కావున మానవుడు హృదయపూర్వకంగా అల్లాహ్ తఆలా వైపు వచ్చినప్పుడు అల్లాహ్ తఆలా అతని వైపు రాడనే విషయమును వివేకము ఎందుకు స్వీకరించును. ఇద్దరు మానవులు పరస్పరం ఇలా వ్యవహరించుకుంటారు, ఇది సహజము. మానవుడు తిరిగి వచ్చినను అల్లాహ్ తఆలా దృష్టిసారించడని దేవుని గురించి ఎలా చెప్పగలరు. అల్లాహ్ తఆలా ఎంతో దయామయుడు, పరమకారుణ్య మూర్తి అయినందున అతడు మానవుని వైపు చాలా ఎక్కువ తిరిగివచ్చును. ఇట్లనిరి. నిజమైన విషయమేమనగా అల్లాహ్ తఆలా ఎంతో దయామయుడు, పరమకారుణ్య మూర్తి అయినందున అతడు దాసుని వైపు చాలా ఎక్కువ తిరిగివచ్చును. అందుకే పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలాకు ఒక పేరు తవ్వాబ్ అనగా చాలా ఎక్కువ తిరిగి వచ్చువాడని వున్నది. దాసుని తిరుగు ప్రయాణం పశ్చత్తాపము, సిగ్గు, నిరాడంబరత, వినయముతో వుండును. కాని అల్లాహ్ తఆలా తిరుగు ప్రయాణం కరుణ, క్షమాగుణముతో వుండును. అల్లాహ్ తఆలా గుణములలో కరుణ లేకున్నచో ఎవరు మోక్షము పొందలేరు. విచారము! వీరు అల్లాహ్ తఆలా గుణముల గురించి గ్రహించలేదు. పూర్తిగా తమ కర్మలు, పనులనే నమ్ముకున్నారు. ఎలాంటి కర్మలు చేయకుండానే మానవుని కొరకు ఈ ప్రపంచములో వేలాది వరములను పుట్టించిన దేవుడు ఇలా వ్యవహరించగలడా!. బలహీనుడైన మానవుడు తమ నిర్లక్ష్యమును వీడి అతని వైపు తిరిగి వచ్చినప్పుడు అది కూడా ప్రాణము వదులుకున్నట్లు, పాత దుస్తులను తమ శరీరము పూర్తిగా విప్పేసి, మండుతున్న దైవ ప్రేమలో దహనమైనను అతని వైపు దేవుడు శ్రద్ధ చూపడా! దీని పేరే దేవుని చట్టమా?

(చష్మయే మఅరుఫత్, రుహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 133-134).

మరల వారిట్లనిరి. అల్లాహ్ తఆలా శుభము, అనుగ్రహ తలుపు ఎన్నడు

మూసివేయబడదు. మానవుడు నిజమైన కోరికతో, వినయముతో, మనస్ఫూర్తిగా తిరిగివచ్చినచో అల్లాహ్‌తఆలా క్షమాగుణప్రపూర్ణుడు, దయామయుడు, పశ్చత్తాపమును ఆమోదించువాడు. ఏ ఏ పామును క్షమించగలడని భావించుట అల్లాహ్ తఆలాను తీవ్రంగా అవమానించుట, అగౌరవపరచడమే అగును. అతని కరుణా నిధులు విశాలమై అంతులేకుండా వున్నాయి. అతనికి ఎలాంటి లోటు లేదు. అతని ద్వారములు ఎవరి కొరకు మూయబడలేవు. ఇంత మంది విద్యావంతులకు ఉద్యోగములు ఎలా ఇవ్వగలమని ఆలోచించుటకు అంగ్లేయుల ఉద్యోగముల వలె అతని పిరిస్థితి కాదు. దేవుని ఆస్థానమునకు చేరినవారందరు గొప్ప స్థానములు పొందుదురు. ఇది ఖచ్చితమైన వాగ్దానము. అల్లాహ్ తఆలా పట్ల నిరాశకు గురయ్యే వ్యక్తి, నిర్లక్ష్యములో వుండగానే మరణమాసన్నమై మృతిచెందిన వ్యక్తి ఎంతో దురదృష్టవంతుడు, దౌర్భాగ్యుడు. అల్లాహ్ తఆలా గురించి నిరాశతో వుంటుండగా నిర్లక్ష్యములో వున్నప్పుడు చివరి క్షణాలు వచ్చినచో నిస్సందేహంగా అప్పుడతని కొరకు తులుపు మూసివేయబడును. (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 296-297).

నిస్సందేహంగా అల్లాహ్ తఆలా క్షమాగుణ తులుపులు తెరిచే వున్నాయి. కాని తుది శ్వాస తీసుకుంటున్నప్పుడు కాక ఆరోగ్యముతో వున్నప్పుడే పశ్చత్తాపమును వ్యక్తపరచవలెను. కావున ఈ రోజులలో మనము అధికంగా పశ్చత్తాపమునకు గురై, ఇస్తిఘ్ఫార్ చేయవలెను. ఈ రమజాన్ మాసము దుఆల ఆమోద మాసము కూడ. దీని చివరి పది రోజులు నకరము నుండి రక్షించునట్టివి. పాపముల క్షమాపణ, పుణ్యములు చేయు అనుగ్రహము అల్లాహ్ తఆలా ద్వారనే లభించును. మనము అల్లాహ్ తఆలాతో కలిసిపోయినచో మన ఇహ, పరలోకము రెండు చక్కబడి పోవును. నేను చెప్పినట్లు మన అహ్మదీయుల కొరకు కొన్ని ప్రదేశములలో తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తున్నారు. ఈ కష్టముల నుండి బయటపడుటకు అల్లాహ్ తఆలాతో సంబంధము పెంచుకోవడమే ఏకైక మార్గము. అల్లాహ్ తఆలాతో మనకు సంబంధము ఏర్పడినచో, మన దురూద్, ఇస్తిఘ్ఫార్ అల్లాహ్ తఆలా ప్రీతిని పొందినచో శత్రువు వెయ్యి ప్రయత్నములు చేసినను మనకు ఎలాంటి నష్టము కలిగించలేడు. కాని అల్లాహ్ తఆలాయే మనతో రాజీ పడనిచో ప్రపంచములోని ఏ సాకు మనకు లాభము కలిగించలేదు. వారి ఏ కృషి మనకు లబ్ధి చేకూర్చదు. కావున మనము అల్లాహ్ తఆలాతో మన సంబంధమును పటిష్టపరచుకోవలెను.

రమజాన్‌లోని దుఆలలో వ్యతిరేకుల ద్వారా నష్టము కలుగకూడదని చాలా దుఆలు చేయండి. నేను చెప్పినట్లు కొన్ని ప్రదేశాలలో అహ్మదీయుల కొరకు అధికంగా ఇబ్బందులు సృషించబడుతున్నాయి. అహ్మదీయులు చాలా కష్టములలో చిక్కుకొని వున్నారు. అల్లాహ్ తఆలా వారి కొరకు సౌలభ్యములను కలిగించుగాక! వారిని వ్యతిరేకుల ద్వారా నష్టము వాటిల్లకుండా రక్షించుగాక! పాకిస్తాన్ అహ్మదీయులు సైతం ఈ రోజులలో తమ కొరకు స్వయంగా, జమాఅత్ కొరకు కూడా చాలా దుఆలు చేయండి. ప్రస్తుతం వ్యాపిస్తున్న కరోనా మహమ్మారి నుండి కూడ సురక్షితంగా వుండుటకు చాలా దుఆలు చేయండి. ఈ ఆపద నుండి అల్లాహ్ తఆలా ప్రపంచాన్ని రక్షించుగాక! మనకు కూడ మోక్షము కలిగించుగాక! నిజమైన రీతిలో దురూద్, ఇస్తిఘ్ఫార్ చదువుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

---ఖుత్బా సానియా----

**1, రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్‌ని,వన్‌సుర్‌ని, వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

**2, రబ్బనా అఘ్‌ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహాన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**3, యా రబ్బి ఫస్‌మఅ దుఅయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్‌జిజ్ వాదక, వ అన్‌సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్‌లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్ధనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్టిడిని వదలకుము.

(1వ పేజి తరువాత) దీని సమాధానం ఏమిటనగా, వారు విశ్వసించినను, సత్కార్యములు కొనసాగిస్తున్నను, సంపూర్ణమైన స్థిరత్వంను, పరిపూర్ణమైన అభివృద్ధిని ఆశిస్తున్నారు. ఇందుకు సరైన దిక్సూచిని కేవలం అల్లాహ్ తాలాయే చూపగలడు. అందులో మానవుని ప్రయత్నానికి ఏమాత్రం అవకాశం ఉండదు. స్థిరత్వం అనగా ఎన్ని కష్టాలు ఎదురైనను తడబాటు లేకుండా ఉండే విశ్వాసం హృదయంలో ఇముడవలెను, మరియు రసవత్తరము లభించు విధముగా వారి సత్కార్యములు కొనసాగుచుండవలెను. అందులో కష్టములు, ఇబ్బందులు ఎదురు కాకూడదు. వాటని ఆచరించనిచో జీవిత మనగడే లేనట్లుగా ఉండవలెను. మొత్తమునకు వారి సత్కార్యములు వారి ఆత్మకు జీవనాధరమై యుండవలెను. అవియే ఆ ఆత్మకు అన్నపానియముల వలే మారవలెను. అవి లేనిచో వారి జీవన మనుగడే నిర్వీర్యం కావలెను. ఏది ఏమైనప్పటికి ఏ విధముగానైతే ఆత్మ దేవుని అనుగ్రహము మరియు అతని సృష్టి ధర్మము ప్రకారము జన్మించునో అదే విధముగా స్థిరత్వంనకు కూడ అనుకూల పరిస్థితులు కేవలం మానవుని ప్రయత్నాల వలన కాకుండా దైవానుగ్రహముతోనే ఏర్పడను.

అభివృద్ధి అనగా: ఆరాధనలు, విశ్వాసంలో మానవుని ప్రయత్నాల వలన పొందే చివరి దశ కాకుండా, కేవలం దైవ హస్తముతోనే ప్రదర్శితమయ్యే అత్యంత అరుదైన స్థానంను వరకు చేరుకోవడం. వాస్తవము ఏమిటనగా, దేవున్ని విశ్వసించు విషయంలో మానవుని ప్రయత్నం, తెలివి తేటలు కేవలం అదృశ్య శక్తి గల దైవము ఒకడు ఉన్నాడనే స్థాయి వరకే మార్గదర్శనం చేయిను. అందువలనే దైవశాసనం మానవుని శక్తి సామర్ధ్యములను మించి అధిక బరువు బాధ్యతలను మోపలేదు. మానవుడు తన సామర్ధ్యమును మించి అదృశ్య విశ్వాస స్థాయికన్న అధిక స్థాయిని పొందవలెనని దైవశాసనం ఎలాంటి ఒత్తిడి చేయడం లేదు. కాని అల్లాహ్ తాలా సన్మార్గులతో ఈ సూక్తిలోనే "హుదల్లిల్ ముత్తకీన్" వారు అదృశ్య విశ్వసంపై స్థిరత్వంను కల్గియుండి, తమ శక్తి సామర్ధ్యములకు అనుగుణంగా ప్రయత్నించినచో అప్పుడు దేవుడు విశ్వాస స్థాయి నుండి బ్రహ్మజ్ఞాన స్థాయి వరకు చేరవేయుదునని, తద్వారా వారి విశ్వాసంలో ఒక నూతనత్వం ఏర్పడునని వాగ్దానం చేసినాడు. ఏవరైతే పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలను పాటించెదరో వారిని పవిత్ర ఖుర్‌ఆన్ కేవలం వారి ప్రయత్నముల ద్వారా సాధించుకున్న విశ్వాస స్థాయిలో, ఆచరణలోనే స్థిరంగా ఉంచకుండా ఆ మానవుని ప్రయత్నాలలో తన వైపు నుండి ఒక దైవతెజస్సు, దైవ సహకారం గల ప్రతిఫలంను అనుగ్రహించును. ఒకవేళ ఇలా అనుగ్రహించనిచో దేవుడు ఉన్నాడనే ఒక ఖచ్చితమైన నమ్మకం ఎలా కుదురుతుంది?. పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క సత్యతకు ఇది ఒక నిదర్శనం. ఉదా॥ మానవుడు దేవుడిని విశ్వసించు విషయంలో నేను తెల్పినట్లు సృష్టిలోని ప్రతి అణువు అతని ఉనికికై సాక్ష్యం ఇస్తుండగా ఆ అదృశ్య శక్తిని దైవంగా భావించకుండా మరేమి చేయగలడు. అంతేగాకా మానవుడు కేవలం తన నడవడిక ద్వార, తన ప్రయత్నంల ద్వారా, తన శక్తి సామర్ధ్యాల ద్వారా దైవ తేజస్సును గూర్చిన వివేకంను సాధించలేడు, విశ్వాస స్థాయి నుండి బ్రహ్మజ్ఞాన స్థాయి వరకు చేరుకోలేడు. దైవ దర్శనం, దైవప్రసన్నతలను పొందుటకు కావలసిన స్థోమతను తనలో కల్పించుకోలేడు. ఇవన్నియు మానవుని శక్తి సామర్ధ్యాలకు అతీతమైనవి.

ఇదే విధముగా మానవుడు తన ప్రయత్నం, సంకల్పంల ద్వార కేవలం నమాజ్‌ను సల్పడం కన్న మిక్కిలి మరేమి చేయగలవు. అధికాధికంగా సాధ్యమైనంత వరకు తనను తాను పరిశుభ్రముగా, పవిత్రముగా ఉంచుకొనుచు చేడు ఆలోచనల నుండి దూరముంటు నమాజ్‌ను సల్పగలడు. అంతేగాకా నమాజ్ పడిపోకుండా (భంగం కలుగకుండా) కాపాడుటకు ప్రత్నించును. అంతకు మించి మనసుతృప్తిగా నమాజ్ సల్పుటకు గల నియమాలను పాటించుటకు, దైవ ఔనత్వం, ఘనతకు తగినట్లుగా సోత్రములను పటించుటకు, పాశ్చాత్తాపము, మన్ననలను వేడుకొనుటకు, దురూద్ (శుభములను) పంపుటకు, ఆరాధనలు చేయుటకు ప్రయత్నించును. కాని ఒక అద్భుతశక్తిని, స్వీయ అభిమానంను, స్వీయ వినమ్రతను మరియు భక్తితో కూడిన అత్యుత్సాహంను, అన్ని రకాల కపటముల నుండి దూరమై దైవాస్థానంలో ప్రత్యేక శ్రద్ధతో నమాజ్ సల్పుచు దైవప్రసన్నతను పొందు శక్తి సామర్ధ్యాలు మానవునిలో లేవు. మానవునిలో ఈ స్థాయి ఏర్పడనంత వరకు అతడు అపాయం నుండి తప్పించుకోలేడనేది వాస్తవం. అందువలనే అల్లాహ్‌తాలా నమాజ్‌ను నిలకడగా ఉంచువారినే నిష్ఠాపరులని తెలిపినాడు. క్రింద పడిపోవు వస్తువును మాత్రమే నిలకడగా నిలుపుటకు ప్రయత్నించవలసి యుండును. కావున "యుఖీమూనస్వలాత" అనగా సాధ్యమైనంత వరకు నమాజ్‌ను నిలకడగా ఉంచుటకు కృషితో, పట్టుదలతో ప్రయత్నించెదరని అర్ధం. కాని దైవ అనుగ్రహం లేని మానవుని ప్రయత్నములన్ని వృదాయేనని తెలుసుకోవలెను. ఇందుకోసమే ఆ కరుణా ప్రపూర్ణుడు, దయామయుడు "హుదన్‌లిల్ ముత్తకీన్ " అని తెల్పినాడు. అనగా సాధ్యమైనంత వరకు అతడు నిష్ఠాపరతతో కూడిన మాధ్యమముల ద్వార నమాజ్‌ను నిలుపుటకు ప్రయత్నించవలెను. ఆపై ఒకవేళ మరల వారు నా గ్రంధమును విశ్వసించినచో, నేను వారిని కేవలం వారి ప్రయత్నముల, సంకల్పములపైనే వారిని వదిలివేయకుండా నేనే స్వయంగా వారి నమాజ్‌ను కాపాడెదను. అప్పుడు వారి నమాజ్ పూర్తి భక్తితో సల్పబడుతుంది. వారి ఆలోచనలకే చిక్కని ఒక నూతన పరివర్తన వారిలో కల్గుతుంది. ఈ అనుగ్రహం కేవలం అతని గ్రంథమైన పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్వసించినందు వలన మరియు వారి శక్తి సామర్ధ్యములను అనుగుణంగా అతని ఆదేశాలపై నడుచుకుంటున్నందు వలన లభించును. ఏది ఏమైనప్పటికి మానవుని కన్నులు అతని సత్య ప్రియుడిని దర్శించుకొనుటకు, మరియు అల్లాహ్ యొక్క సౌందర్యమును తిలకించుటకు ఆధ్యాత్మిక అభిరుచితో కూడిన ఒక అద్భుతమైన పరివర్తనము ఏర్పడుటకు, మరియు ప్రపంచపు దుర్మార్గాముల నుండి, అనేక రకాల పాపముల పట్ల కన్నులు, చెవులు, నాలుక, కాళ్ళు, చేతులు కలసి మనస్సుకు ద్వేషమును కల్గించుటకు కావలసిన సహజ సిద్ధమైన ఉత్సాహం, స్వీయ అభిమానం, వినమ్రత, పరిపూర్ణమైన భక్తి మొ॥నవన్ని ఏర్పడునట్లు చేయడమే నమాజ్‌కై మార్గదర్శనం చేయుదుననే అల్లాహ్ వాగ్దానంలోని అంతర్యం. దీనిని గూర్చియే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్ లో " ఇన్నల్ హసనాతి యుజ్‌హిబ్‌న సయ్యిఆతి" అని తెలుపడం జరిగినది.

(హఖీఖతుల్ వహీ, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 136-139)

(2వ పేజీ తరువాత) లక్షలాది ముస్లిములు ఎలాంటి భయము లేకుండా కేవలం శాంతి స్థాపన కొరకు ఒక ప్రకాశవంతమైన గోపురం వలె నిలిచియున్నందున, వీరు అహ్మదియ్య జమాఅత్‌నకు చెందినవారైనందున నాకు చాలా అనందము కలిగినది.

నా ఉపన్యాసము తరువాత వేదికపై నున్న అతిథులందరు ఇస్లాం బోధనలను సరిగా అర్థం చేసుకున్నామని తెలుపు విషయంలో ఒక అతిథి తన అభిప్రాయంను ఇలా వ్యక్తపర్చెను, ఇస్లాంను ఇంత సుందరముగా వర్ణించడం చాలా సంతోషంను కల్గించుచున్నది, డేనిష్ ప్రజలకు ఇస్లాంను గూర్చి కేవలం ఒకే ఒక అంశంను గూర్చిన అవగాహణ మాత్రమే గలదు. ఇస్లాంలో శాంతిని ఆశించే వర్గాలున్నాయనే విషయం వీరికి తెలియదు. నా దృష్టిలో ఈ విషయాన్ని తెలియజేయడం తప్పనిసరి. నేడు ఈ కార్యక్రమములో పాల్గొన వారందరు ఒక నూతన సంకల్పముతో తమ తమ గృహాలకు వెళ్ళెదరని నేను విశ్వసించుచున్నాను. ప్రత్యేకించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిత్రపటములకు పునాది వేయబడిన డెన్మార్క్ ప్రజలతో నేనిట్లంటిని. ఈ చర్యల వలన విద్వేషములు పెరుగును. అశాంతి కలుగును. వినాశనము సంభవించును. మీకేమియును లభించదు. ఈ చిత్రపటములపై చర్చించుట వాస్తవానికి మా కొరకు ఎంతో సున్నితమైన విషయమైనను మీరు ఉత్తమ పద్ధతిలో మాకు నచ్చచెప్పినందున మాకు వాస్తవికత అర్థమైనదని వారు అంగీకరించిరి.

ఒక అతిథి ఇట్లనిరి. నేటి ఉపన్యాసము తరువాత ఇస్లాం గురించి ప్రజల అభిప్రాయము తప్పక మారును. ఇంకను ఇట్లనిరి. ఇస్లాంను ఇంకా మంచిగా అర్థము చేసుకొనుటకు నేనొక పవిత్ర ఖుర్‌ఆన్‌ను కూడ తెప్పించుకొన్నాను. ఇందులో సూచనలు కూడ గలవు. నేటి సాయంత్రం తరువాత నా అల్ప విద్య గురించి నాకు తెలిసినది. నేను పవిత్ర ఖుర్‌ఆన్ కూడ చదువుతానని వారనిరి.

నేను మీకు తెల్పినట్లు నాక్సుకో నుండి అనేకులు పాల్గొనిరి. కార్యక్రమము తరువాత వారిలో ఒక అతిథి ఇట్లు వ్రాసిరి. మేము మీకు ఎన్నో వేల సంఖ్యలో కృతజ్ఞతలు తెలుపుచున్నాము. ఈ కాన్ఫరెన్స్ జీవితమంతా ఒక జ్ఞాపకార్థంగా యుండును. అనుభవంగా గుర్తుండును. ఇంకా ఇట్లనిరి. కూపన్ హీగన్ నుండి నాక్సుకో వరకు తిరుగు ప్రయాణంలో ఒక ప్రత్యేక వాతావరణము ఏర్పడెను. ప్రయాణము మొత్తంలో ఈ కాన్ఫరెన్స్ గురించి మట్లాడుకున్నాము. మేమొక మంచి రోజు గడిపినాము, ఎంతో నేర్చుకొనుటకు మాకు అవకాశం లభించినదని ప్రతి ఒక్కరు ఏకాభిప్రాయముగా తెలిపిరి.

ఒక పత్రికా కారుడిట్లు తమ అభిప్రాయమును వెల్లడించెను. నేను చాలా నేర్చుకున్నాను. ప్రత్యేకంగా మీడియాలో చూపబడుచున్న ఇస్లాం ముఖము వాస్తవరహితమైనదనే ఖలీఫాగారి ఉపన్యాసం నన్ను ఆలోచించునట్లు చేసెను. ఏ విషయములో వారిని తప్పు పట్టలేము. ఎందుకనగా వారు ప్రసంగించిన విషయములన్నియు ప్రేమానురాగము, పరస్పర గౌరవము గురించే యుండెను. ఈ విషయములే శాంతికి మూలమని వారనిరి. మరల వారు ఇలా తెల్పిరి: వారు మా అందరికి మరో ప్రపంచ యుద్ధమును గూర్చి తెల్పిరి, ఈ విషయము మమ్ములను భయభ్రాంతులకు గురిచేసినది. గతంలో కూడ నేను ఒక్కరిద్దరితో ఈ ప్రపంచ యుద్ధమును గూర్చి వినియుంటిని. నేను ఆ విషయమును నమ్మలేదు. కాని నేడు నా ఆలోచనలే పూర్తిగా మారినవి. ఈ విషయము పట్ల నేను చాలా శ్రద్ధ వహించవలసిన అవసరం గలదు. ఖలీఫా గారు ఈ విషయమును తెల్పిన విధానంను చూసినచో నన్ను ఆలోచించునట్లు చేయుచున్నది.

ఒక మహిళ అతిథి తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి, ఈ విషయాలన్ని మానవున్ని ఆలోచించునట్లు చేయుచున్నవి. మరో విధముగా భయభ్రాంతులకు గురి చేయుచున్నవి. ఎందుకనగా ఖలీఫా గారు భవిష్యత్తును గూర్చి ఒక భయంకరమైన దృశ్యమును విక్షింపజేసిరి, వారు మనందరికి యుద్ధాల వలన జరుగు నష్టాలను గూర్చి వివరించిరి. శాంతిని నెలకొల్పుటకు కృషి చేయవలసిన సమయం నేడు కూడ కలదని వారు సూచించిరి. అలా కానిచో మనము భవిష్యత్తులో బాధ పడవలసి వచ్చునని కూడా వారు తెల్పిరి.

ఒక డేనిష్ మహిళ ఇట్లనిరి. నేటి కంటే ముందు ఇస్లాం గురించి అన్ని విషయములు ప్రతికూలంగానే యుండెవి. కాని నేను నేడు ఇస్లాం బోధనలు కేవలం ప్రేమాభిమానాలనే బోధిస్తాయని విన్నాను, అంతే గాకుండా ఐ.ఎస్.ఐ.ఎస్ ఇస్లాం కాదని, అన్ని ధర్మాల వారి ప్రార్థన మందిరాలను కాపాడనట్లు ఇస్లాం బోధనలు గలవని నేను ఈ రోజే నేర్చుకున్నాను.

మరో డేనిష్ మహిళ ఇలా తెల్పిరి, మీడియా ద్వారా చూపబడుచున్న ఇస్లాం ముఖము పొరపాటును విషయమును నిరూపించిన వ్యక్తితో కలిసినందుకు నాకు చాలా గర్వంగా ఉన్నది. నేను చాలా భావోద్వేగానికి గురై ఉద్రేకము పొందినాను. సరైన జిహాద్ భావము తెలిపిన వ్యక్తితో నేను కలిసినాను. మీడియా అభిప్రాయ స్వేచ్ఛ, ప్రపంచములో శాంతి స్థాపనను సమన్వయమును కొనసాగించుట గురించి వారి మాటలు నాకు చాలా నచ్చినవి.

మరో డేనిష్ అతిథి ఇట్లనిరి. ఖలీఫా తమ ఉపన్యాసములో ఖుర్‌ఆన్ ద్వారా సూచనలిచ్చినారు. వీరి వద్ద కల్పిత పదములు కాక వాస్తవము కలిగియున్నావని దీని ద్వారనే అర్థమవుచున్నది. ఈ విషయాల ద్వారా నిరూపిత మవునదేమనగా పాశ్చత్య దేశాలలో ముస్లింలకు ఇంటిగ్రేషన్ చాలా అవసరము. ఎందుకనగా ముస్లింలు పాశ్చత్య అధికారానికి వ్యతిరేకులు కారు, ఎందుకనగా శాంతి, సామరస్యం, ఇతరులను గౌరవించుటయే అధికారత్వం. వాస్తవముగా నేను నిజము చెప్పిదలచినచో ముస్లిముల వలన మధ్య తూర్పులో జరుగుచున్న యుద్ధములతో డేనిష్ ప్రజలు చాలా భయపడుచున్నారు. కాని నేడు అక్కడ జరుగుచున్నది ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం లేదా వారి ధర్మ తప్పిదము కాక వారి బోధనను కల్పితం చేసినందునే ఇలా జరుగుచున్నదని తెలిసినది.

విశ్వవిద్యాలయ ఒక విద్యార్థి ఇట్లనెను. వారి ఉపన్యాసం చాలా ప్రసంశనీయమైనది. ఇస్లాం బోధనలు శాంతియుతమైనవని తెలిపిరి, ఈ బోధనలపై మనమందరము ఆచరించవలెను. మరల ఇట్లనిరి: నాపై, సభికులందరిపై ఇస్లాం శాంతియుత ధర్మమని నిరూపితమైనది. దీనిని ఖుర్‌ఆన్ సూక్తులతో ఖలీఫా గారు నిరూపించినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము వారి ఉత్తరాధికారుల ఉదాహరణలతో నిరూపించినారు. ఇది నాకెంతో నచ్చినది. అహ్మదియ్య జమాఅత్ ఉద్దేశములను కూడ స్పష్టము చేసినారు. ఇలా సరియైన ఇస్లాంను అర్థం చేసుకొనుటకు నాకు అవకాశము లభించినది.

మరో అతిథి తమ అభిప్రాయంను వెల్లడించుచు ఇట్లనిరి. మన సంతానానికి, మనకు ఎదురవుచున్న సమస్యల గురించి ఖుర్‌ఆన్‌ను ఆధారంగా చేసుకొని ఆయా సమస్యల పరిష్కారము తెలుపుట చాలా గొప్ప విషయము. న్యాయము గురించి ఖుర్‌ఆన్ ఇంతగా ఆదేశించుచున్న విషయము నాకింతకు ముందు తెలియదు. ఇంకను ఇట్లనిరి. ఇస్లాం గురించి నా అభిప్రాయములు పూర్తిగా మారిపోయినవి. గతములో మీడియా చెప్పినదే నాకు తెలిసేది. కాని తేర వెనుక వాస్తవాన్ని నేను గ్రహించాను. ఖలీఫా గారు ఖుర్‌ఆన్ సూక్తి ద్వారా మీరు ద్వేషించే వ్యక్తులతో కూడ న్యాయంగా ప్రవర్తించుము అని తెలిపిన విషయం చాలా అద్భుతం. గత కాలములో ముస్లిములు యూదులతో, క్రైస్తవులతో సత్ప్రవర్తనగా మెలిగేవారను విషయము వారు తెలుపడం నాకు నచ్చినది. ఈ విషయము నా హృదయమును చాలా ప్రభావితం చేసెను.

హ్యూమేనిస్ట్ సొసైటికి చెందిన ఒక మహిళ ఇట్లనిరి. సంపూర్ణ శాంతి గురించి ప్రజలకు అవగాహన తక్కువగానే గలదు. కాని నేడు నేను చాలా నేర్చుకొన్నాను. మీడియా కేవలం చెడునే ప్రదర్శించుచున్నది. మంచిని గూర్చి ప్రసారమే చేయడం లేదు. డెన్మార్క్‌కు చెందిన మీడియా మొత్తం నేడు ఇచట ఉండవలసినది. నా దేశ ప్రజల ఈ విధానం వలన నేను చింతించుచున్నాను.

మరొక డెనిష్ మహిళ ఇలా తెల్పిరి: నాకు ఇస్లాం గురించి ఏమి తెలియదు. కాని నేడు నేను చాలా నేర్చుకొన్నాను. ఈ విధంగా మీ ఖలీఫా నా ఉపాధ్యాయులనే ఆనందము నాకు గలదు. ఇస్లాం శాంతియుత ధర్మమని నేను విశ్వసించుచున్నాను. ప్రజలు ఖలీఫా గారి సందేశము పట్ల శ్రద్ధను చూపవలెను. డెనిష్ భాషలో నాకు ఖలీఫా గారి సందేశమంతయు లభించినచో చాలా బాగుండును. ఆయా పదాలను అవగాహన చేసుకొని, ఇతరులకు కూడ చేరవేయవలెననే కోరిక నాకు గలదని తెల్పిరి. డెన్మార్క్ అంతటా ఖలీఫా గారి సందేశము వ్యాపింపజేయవలెను. వారి సందేశమును మనము నమ్మవలెను, వారితో నేర్చుకోవలెను. ముస్లిములందరు క్రూరులని నేను భావించేదానిని. ఇటువంటి అభిప్రాయములు కలిగియున్నందున నేడు నేను సిగ్గుపడుచున్నాను. వారిలో అధికులు ఉత్తములు. కాని మీడియా






**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

మనలను తప్పుడు సమాచారంతో త్రప్పు ద్రోవ పట్టించుచున్నది. మరల ఆ మహిళ ఇలా తెల్పసాగెను, ఈ రోజు ఉదయం నేను ఈ కార్యక్రమానికి వచ్చుచుండగా నా భర్త నన్ను వారించెను. ఎందుకనగా అక్కడ ఏమైన ఆత్మాహుతి దాడులు జరుగవచ్చునని వారు భయపడిరి. కాని నేను వారిని కూడ వెంట తీసుకవచ్చితిని. ఎందుకనగా నేను పట్టు వీడను. తన భర్త వచ్చినందుకు ఆ మహిళ ఆనంధించ సాగెను, అంతేగాకా వారిరువురు చాలా ఉద్వేగంనకు గురి అయిరి. మరల ఆ మహిళ ఇలా తెలిపెను, ఇలాంటి కార్యక్రమాలకు ఆహ్వానించిన తరువాత కూడ రాని వారు మూర్ఖులు.

ఒక డేనిష్ రాజకీయ వేత్త కీమ్ లోఫన్ హెూమ్ ఇట్లనిరి. ఒక ఖలీఫాను కలవడం ఇదే మొదటిసారి. వారిని కలవడంతో వచ్చిన అనుభూతి మరే ఇతర ముసల్మాను కలసిన రాలేదు. మరల వారు ఇలా తెల్పిరి: మీ ఖలీఫా గారు ఇస్లాంను గూర్చి రెండు ప్రత్యేక విషయాలను తెల్పిరి, ఆ విషయాలను నేను కలసిన ఏ అరబ్ ముస్లింలు కూడ తెలుపకుంటిరి, ఇస్లాం సర్వ మతములకు స్వాతంత్ర్యమిచ్చునని మీ ఖలీఫా స్పష్టము చేసిరి. ఇంకను ఇట్లనిరి. ఖలీఫా పిలుపును ప్రపంచము వినవలసిన అవరసమున్నది. వారి పదములను దూర దూరము వరకు వ్యాపింపజేయవలెను. బహుశా మీరు చిన్న జమాఅత్ కావచ్చు. కాని మీ సందేశము చాలా పెద్దది. మరల వారు ఇలా తెల్పిరి: ఈ కార్యక్రమము చాలా విజ్ఞానవంతమైనది. నేను ముహమ్మద్ ప్రవక్తను గూర్చి మరియు ఖుర్ఆన్ ను గూర్చి ఎన్నో విషయాలను తెలుసుకుంటిని. ఉదా॥ వారు (స) క్రైస్తవులకు మస్జిద్‌లో ఆరాధన చేసుకొనుటకు అవకాశం నిచ్చిరి. అంతేగాకా వారు సంఘ విద్రోహ చర్యలను వ్యతిరేకించేవారు.

అమెరికా రాయబార ప్రతినిది ఇలా తెల్పిరి: ఖలీఫాగారు ఇస్లాం యొక్క వాస్తవమైన ముఖమును పరిచయం చేసిరి. ప్రజలు బ్రెజిల్ మరియు ఫారిస్‌లో జరిగిన దాడుల వలన ఇస్లాం అనగా భయపడుచున్నారు. కాని ఖలీఫా గారు అట్టి ఉగ్రవాద సంస్థలతో ఇస్లాంకు ఎలాంటి సంబంధము లేదని, ఇస్లాం ఒక విజ్ఞత, శాంతి సామరస్యము కల్గిన ధర్మమని తెలియపర్చినారు. ఖలీఫా గారు తెల్పిన విషయాలను నేను రాయబారికి తెలియజేయుదును. మరియు నేటి సమస్యలను అధిగమించే అంశాలను గూర్చి వారికి తెలియజేయుదును. అనగా భావహక్కు, ప్రజల ఐకమత్యం.

ఉపాధ్యాయురాలైన ఒక డేనిష్ అతిథురాలు ఇట్లనిరి. నేడు నేను ఇస్లాం గురించి చాలా నేర్చుకొన్నాను. మీ ఖలీఫా తెలుపుచుండగా నేను వినిన విషయాలను నా విద్యార్థులకు తెలిపెదను. మరల వారు ఇలా తెల్పిరి: అనేకులు ఇస్లాం నామముతోనే భయభ్రాంతులకు గురి అవుచున్నారు. కాని ఖలీఫా గారితో నేను నేర్చుకున్నది ఏమనగా : మనము ఇస్లాం నుండి కాక ఉగ్రవాదము, క్రూరత్వము నుండి దూరముండవలెను. ఇస్లాం – ఉగ్రవాదము రెండు వేర్వేరు విషయములు. మరల వారు ఇలా తెల్పిరి: ఇస్లాం గూర్చి తెలుసునని నేను చాలా భావించుకొంటిని, కాని వాస్తవానికి నాకు ఇస్లాం గూర్చి ఏమియు తెలియదు. ఉదా॥ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్రైస్తవులతో, యూదులతో ఉత్తమముగా ప్రవర్తించిరి. ఈ విషయము నన్ను చాలా ఉద్వేగమునకు గురి చేసినది. వారి ఉపన్యాసం చాలా విలువైనది. ముసల్మానులలో, ముస్లిమేతరులలో చెడు ఆచరించుచున్న వారందరిని ఖలీఫాగారు హెచ్చరించిరి.

మరొక అతిథి ఇలా తన అభిప్రాయంను తెలిపెను. నేను ఇతరుల ప్రసంగమును కూడ విన్నాను, కాని ఖలీఫా గారి ప్రసంగము చాలా ఆదర్శప్రాయమైనది. వారు మూడవ ప్రపంచ యుద్ధము వలన జరుగబోవు పరిణామాలను చాలా వివరంగా వెల్లడించిరి. వాటిని వినిన తరువాత నేను చాలా భయ బ్రాంతులకు గురి అయినాను, కాని వారి ప్రసంగము వలనే మనశ్శాంతి చేకూరినది.

మాల్మూలో కూడ 140 మంది కన్న అధికులైన స్వీడిష్ అతిథులు పాల్గొన్నారు. లోక్ సభ సభ్యులు, మాల్మూ నగర మేయర్, సి.టి. పోలీస్ చీఫ్, చర్చి ప్రతినిధులు, విశ్వవిద్యాలయముల ఆచార్యులు, వివిధ విభాగాలకు చెందిన వారు పాల్గొనిరి.

ఒక యూద అతిథి ఇట్లనిరి. నేటి ఈ రోజు నా కొరకు చాలా అవగాహన గలదైనది. ఎందుకనగా నేను ఇస్లాం గురించి చాలా నేర్చుకొన్నాను. ఈ ప్రపంచములో ఇస్లాంను గూర్చి అనేకులు చాలా భిన్నా భిప్రాయాలను కల్గియున్నారు. అంతేగాకా మేమందరం ముసల్మానుల ఆత్మాహుతి దాడులకు భయకంపితుల మవుచున్నాము. ప్రేమానురాగం గురించి మాత్రమే గల ఒక ముస్లిం నాయకుని సందేశమును విని నేను చాలా ఆశ్చర్యపోతున్నాను. మీరు కేవలం దైవారాధన చేయుచు, మానవ సమాజం పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించాలని ఖలీఫా గారు తెల్పిరి, అంతేగాకా ముస్లింలు కూడా మా సోదరులే అనే భావన మాలో కల్పించిన ఘనత ఖలీఫా గారికే చెందుతుంది. తద్వార పాలస్తీనీయుల కొరకు నా హృదయంలో అభిమానం జనించినది. అంతేగాకుండా వారిలో కూడా అధికులు చెడ్డవారు కాదనే ఆలోచనలు కూడ నాలో కల్గాయి. మొత్తానికి తమ తప్పిదమును ఎవరు అంగీకరించరు. మనమే వారిని క్షమించాలి.

ఆసుపత్రిలో పని చేసే క్రైస్తవ ప్రీస్ట్ అయిన ఒక క్రైస్తవ మహిళ ఇట్లనిరి. వాస్తవము ఏమిటనగా ఇక్కడి మాల్మోమేలో, మరియు యూరప్‌లో ప్రజలు ముస్లింలతో, మస్జిద్‌లతో భయభ్రాంతులకు గురైనారు. కాని ఇక్కడ ఖలీఫా గారు శాంతి విషయంలో, ప్రజల హక్కులపై అనేక ఆధారాలతో బాధ్యతలను గుర్తు చేయుచు చాలా విలువైన విషయాలను చర్చించినారు. వారు మనకు ఒక మస్జిద్ యొక్క లక్ష్యమును గూర్చి వివరించిరి. ఇతరులను కూడా ఈ లక్ష్యసాధనకు ప్రేరేపితులను చేయుటలో సఫలమునొందురని నేను ఆశించుచున్నాను. నిజానికి వారు నన్ను ప్రేరేపితురాలిని చేసిరి. మస్జిద్ యొక్క లక్ష్యమును గూర్చిన అంశం నేటి రోజులలో చాలా అవసరమైనది. మరియు ఆ అంశంనకు చెందిన ప్రతి అక్షరం, ప్రతి అర్థం చాలా ప్రభావితం చేయును. ఇతరులతో భయపడకూడదని వారు తెల్పిరి, పరస్పరం అర్థం చేసుకొనుటకు ప్రయత్నించవలెను. మరియు ఒకరి ఆలోచనలను మరొకరితో చర్చించుకోవలెను, మీ ఖలీఫా ఉపన్యాము నన్ను కుదిపివేసినది. నేను చాలా భావోద్వేగానికి లోనైనాను. నేడొక ముస్లిం నాయకుడు కేవలం శాంతి గురించే మాట్లాడుచుండగా నేను విన్నాను. ఇస్లాం ప్రజాసేవ ధర్మమని వారు నాకు బోధించిరి. వారి ఉపన్యాస భాగమేమనగా మానవజాతి తన సృష్టికర్తను గుర్తించవలెను. దేవునిపై పూర్తి నమ్మకముండవలెను. నా అభిప్రాయము కూడ ఇదే.

మాల్మూ నగర మేయర్ ఎండర్సన్ గారిట్లనిరి. ప్రసంగంలో శాంతి స్థాపనకై విశ్వాసాన్ని పెంపొందించడమే గాకుండా, ఈ ప్రాంతములో నిర్మించిన మస్జిద్ యొక్క ఉద్దేశమును కూడా వారు తెల్పిరి. కావున మేము ఈ మస్జిద్‌ను శాంతి స్థాపన, ఏంటిగ్రేషన్‌కు కారణముగా భావించెదము.

ఒక పత్రిక కారుడు ఇట్లనెను. ఈ మస్జిద్ ఖర్చులు జమాఅత్ సభ్యులు స్వంతంగా చెల్లించినారను విషయము చాలా ఆశ్చర్యకరమైనది. ఈ విషయం నాకు చాలా ఆశ్చర్యము కల్గించుచున్నది. ఎందుకనగా ఇది చిన్నపాటి మూల ధనం కాదు. 30 మిలియన్ క్రోన్ల విషయము. ఈ పనిని పూర్తిగా మీరే నిర్వర్తించినారు. చాలా విజయప్రదమైన అంశం ఇది. నేను చాలా ప్రభావితున్ని అయినాను. వారు మరల ఇలా తెల్పిరి: ఉగ్రవాద దాడులు, దౌర్జన్యం, అల్లకల్లోల స్థితులను చూస్తున్నాము. కాని మీరు అందుకు పూర్తిగా విరుద్దులు. మరల వారు వారి ఒక సంఘటనను తెల్పిరి: కొద్ది రోజుల క్రితం నేను ఒక సూపర్ మార్కెట్‌కు వెళ్ళు చుంటిని. అక్కడ ఒక వ్యక్తి నీవు ముస్లిం మహిళవా?. అని ప్రశ్నించెను. అందుకు నేను ముస్లింను కాదని, క్రైస్తవురాలినని ఆ వ్యక్తికి సమాదానం నిచ్చితిని. అందుకు ఆ వ్యక్తి ఒకవేళ నీవు క్రైస్తవురాలివే అయినచో నరకంనకు వెళ్ళెదవనెను, ఆ మహిళ మరల ఇలా తెలుపెను, ఆ సంఘటణ తరువాత నుండి ముస్లిం ఆలోచనలన్ని ఒకేలా ఉండునని నేను భావించితిని. కాని మీ ఆలోచనలు చాలా భిన్నమైనవి. ఆ మూర్ఖపు మాటలు మీ అహ్మదీయులలో కనిపించవన సాగిరి.

మాల్మూ విశ్వవిద్యాలయములో బోధించే ఒక అతిథి ఇట్లనిరి. ఖలీఫా ఉపన్యాసము చాలా ప్రభావితముగా యుండెను. శాంతి, ప్రేమ, సామరస్యము, అనుకూల, అంతర్జాతీయ సందేశము వారు మాకందించిరి.

ఇదే విధముగా lund university Malmo లో ఇస్లామీయ ఆచార్యులు కూడ వచ్చియుండిరి. ఖలీఫా ఉపన్యాసము చాలా ఆసక్తికరముగా, ప్రభావము చేయునట్లుగా యుండెను. ప్రసంగం తదుపరి ప్రజలు ప్రసంగమును ఆధారం చేసుకొని పరస్పరం చెర్చించుకోవడంను నేను వీక్షించినాను. సాహజముగ అతిథులందరు వారి ప్రసంగముతో ప్రభావితులైనారు. మరి కొందరు ఆ ప్రసంగపు

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి నరియైన మార్గమును చూవడు. (నిసా: 138) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

ప్రతిని అడుగుచుండిరి. మరల వారు ఇట్లు తెల్పిరి: ఇక్కడ అందరు ఏకమైనారు. అంతేగాక ఈ ప్రాంతములో సున్ని జమాఅత్‌కు చెందిన ప్రథమ మస్జిద్‌ను నిర్మించిన వ్యక్తి కూడ ఈ కార్యక్రమములో పాల్గొనిరి. వారితో పాటు యూదులు, క్రైస్తవులు, ఇతర ధర్మమునకు చెందినవారు కూడ ఈ కార్యక్రమములో పాల్గొనిరి.

స్వీడిష్ సంస్థ చర్చ్ ఆఫ్ సేంటాలోజి చీఫ్ ఫర్ ఇన్ఫర్మేషన్ కూడ వచ్చిరి. ఖలీఫా తమ ఉపన్యాసములో ఒక గొప్ప ప్రయోజనము కొరకు మనము మన స్వార్థములను వీడవలెను అనే ఒక వాక్యమును ఉపయోగించిరి, ఈ వాక్యము నన్ను చాలా ప్రభావితున్ని చెసింది.

తల్లిదండ్రులు పోలిష్ అయిన ఒక మిత్రులు మైకల్ స్వీడన్‌లోనే యుంటున్నారు. ఇట్లనిరి. ఉపన్యాసము అన్ని విధాలా సంపూర్ణంగా యుండెను. ఇందులో శాంతి, పరస్పరము సహాయము చేయుట గురించి సందేశము గలదు. అంతేగాకా వారు ఆఫ్రికా దేశాలలో ఏర్పాటు చేస్తున్న మౌళిక సదుపాయాలు, స్కూల్లు మొ॥ వాటిని గూర్చి కూడ ప్రస్తావించిరి. ఇట్లనిరి. నాకు దేవుని పట్ల నమ్మకము గలదు. కానిక్కడ ఇతరులు నమ్మరు. దేవునిపై నమ్మకము గల, సృష్టికర్తపై గట్టి నమ్మకము గల వ్యక్తి స్వీడన్ వచ్చినందుకు నాకు చాలా గర్వముగా నున్నది. ఈ ప్రసంగము వినిన తదుపరి నాలో ఇస్లాంను గూర్చి భయము వీడినది. కేవలం ఉగ్రవాద సంస్థలతోనే నాకు భయము గలదు. ఈ రెండు వేరు వేరు అను విషయాలు నాపై తేట తెల్లమైనవి.

యుగస్లేవియా నుండి వచ్చిన ఒక ముస్లిం అతిథి ఇలా తన అభిప్రాయమును వెల్లడించిరి. ఖలీఫా గారి ప్రసంగపు పదాలు నా మనసును తట్టినవి, నేను వారి ప్రతి విషయముతో ఏకీభవించెదను. వారు ఇస్లాంపై జరుగుచున్న దాడులను ఎదుర్కొనట్లుగా మరే ముస్లిం నాయకుడు ఎదురు కోలేదు. సమానత్వం మరియు ఇతరులకు సహాయంను అందించే విషయాలపై ప్రత్యేక శ్రద్ధను కనబర్చిరి. అంతేగాకా నిస్సహాయులను ఆదుకోవడమే ఇస్లాం బోధనల సారాంశమనిరి. మరల వారు ఇలా తెల్పిరి: నేను అహ్మదియ్యత్ పట్ల గర్వించుచున్నాను. ప్రజలలో ఇస్లాంను గూర్చి అనేక చెడు అభిప్రాయములు గలవు. వాటిని సవరించడం సాధారణమైన విషయం కాదు. కాని ఖలీఫాగారు ఈ విషయంలో అందరి కన్న ముందున్నారు.

ఒక స్వీడిష్ అతిథి తమ అభిప్రాయములను ఇట్లు వ్యక్తపరచిరి. ఈ సాయంత్రము నన్ను చాలా ప్రభావితము చేసెను. ఇస్లాం ఏమిటో నాకు తెలిసినది. ఖలీఫా కొన్ని నిమిషములలోనే అనేక అంశములపై చర్చించిరి. ఇస్లాంను ఎలా రక్షించిరో నేనింతకు ముందు వినలేదు. మరల వారు ఇట్లనిరి: కొందరు ముసల్మానులు చెడు స్వభావం గలవారు గలరు. కాని ఖలీఫాగారు పవిత్ర ఖుర్ఆన్ ద్వారా అట్టి వారు పవిత్ర ఖుర్ఆన్ బోధనలకు విరుద్ధముగా నడుచున్నారని నిరూపించిన విషయంను నేను అంగీకరిస్తున్నాను.

ఈ విషయమునే ఆధారంగా చేసుకొని ఒక రాజకీయ నాయకుడు తన ఉపన్యాసంలో మీరందరు ఒక స్వచ్ఛమైన ముస్లిం ద్వారా సామరస్యపు అనుభూతిని పొందవలెను, నేను కూడ కార్యక్రమములో పాల్గొన్నంత సమయం సామరస్యపు అనుభూతిని పొందినాననిరి.

ఒక క్రైస్తవ పాద్రి ఇట్లనిరి. మీ ఖలీఫా ఉపన్యాసములోని ప్రతి అక్షరముతో నేను ఏకీభవిస్తున్నాను. ప్రత్యేకంగా మనము దేవున్ని స్మరించుకోవలెను, ఇదే ధర్మమునకు పునాది అని వారు తెల్పిన విషయము నాకు ఎంతో స్ఫూర్తినిచ్చినది. వారు ఆరంభములో ఖుర్ఆన్ చదవడం నన్ను ఎంతగానో ప్రభావితం చేసేను. ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చెను.

మరోక అతిథి ఇట్లనిరి: నేటి ప్రసంగంలో అనేక అంశాలు చర్చించబడినవి. ఇస్లాం దౌర్జన్యనకు పాల్పడు ధర్మమని ప్రజలు భావించెదరు. కాని ఖలీఫా గారి ప్రసంగము అందుకు భిన్నంగా గలదు.

మరోక స్వీడిస్ అతిథి ఇట్లనిరి: ఇస్లాంను గూర్చి నేను చాలా విషయాలను నేర్చుకున్నాను. ఇస్లాం ఒక కఠినత్వం గల ధర్మమని ఎల్లప్పుడు మీడియా మనకు తెలియజేస్తుంది, కాని అందుకు భిన్నంగా నేడు మనము ఇస్లాంను గూర్చి ఆలకించడం ఆనంధమును కల్గిస్తున్నది. ఖలీఫా గారు మనకు ధైర్యంను చేకూర్చినారు. మనలో గల భయ భ్రాంతులను తొలగించిరి. అంతేగాకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు శాంతిప్రదాత అని నిరూపించిరి. ఇది చాలా శుభపరిణామము.

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

మరొక మహిళ అతిథి ఇట్లనిరి: నేటి కార్యక్రమములో పాల్గొనుటకు ముందు వరకు నేను ఇస్లాంను గూర్చి భయపడుచుంటిని. కాని నేడు నేను చూసిన దృశ్యం, నేను ఆలకించిన విషయము నా ఆలోచనలకు పూర్తి భిన్నంగా యున్నవి, కరుణ, మానవత దృక్పధం, శాంతి మొ॥ అంశాలపై ఖలీఫా గారి సందేశము ఆధారపడి యున్నది. అంతేగాకా ఎదుటివారు ఏధర్మమునకు చెందిన వారని చూడకుండా ప్రతి ఒక్కరితో ప్రేమాభిమానాలతో వ్యవహరించవలెనని ఖలీఫా గారు సూచించిరి. ఈ విషయము నా హృదయమును తట్టినది. అంతేగాకా ఇస్లాం ఇరుగు పొరుగు వారి హక్కులను కూడా చెల్లించాలని బోధించుచున్నట్లు కూడా ఖలీఫా గారు తెల్పిరి.

ఇలాంటి అభిప్రాయములను వ్యక్త పర్చినవారిలో బౌద్ధులు కూడ యున్నారు, క్రైస్తవులు కూడ యున్నారు. ఇస్లాం బోధన, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శము నిశ్చయముగా ఉగ్రవాదమునకు విరుద్ధముగా యున్నదని ప్రతి ఒక్కరు అభిప్రాయపడిరి.

లోక్ సభ సభ్యులొకరు ఇట్లనిరి. ఖలీఫా ప్రతి చోట, ప్రతి వేదికపై ఇస్లాంనకు ప్రాతినిధ్యం వహించవలెను. ప్రజలు వారి మాటలను వినవలెను. ఇస్లాం గురించి ఎవరికైనా ఏదైనా భయము యున్నచో అది నేడు తొలగి పోయి ఉండవచ్చును. మరల వారిట్లనిరి: ఈ ప్రసంగమును ఆస్ట్రియా ప్రజలకు అందించవలెయును. ఎందుకనగా ఆయా దేశ ప్రజలు ఇస్లాం పట్ల ద్వేషంను, మరియు ఇస్లాం వలన భయమును కల్గియున్నారు. వారందరు ఈ ప్రసంగమును తప్పక వినవలెను. తద్వారా ఇస్లాం ఒక శాంతి ప్రదమైన ధర్మమనే విషయము వారికి కూడ అర్థమవును. ఖలీఫా గారు చాలా అద్భుతముగా మస్జిద్ యొక్క ఆవశ్యకతను వివరించిరి. అంతేగాకా స్వలాత్ (నమాజ్) యొక్క అర్థమే శాంతి, సామరస్యమని కూడా వారు తెల్పిరి. అహ్మదియ్యా జమాఅత్‌కు రాజకీయంతో ఎలాంటి సంబంధము లేదని, ఇది కేవలం శాంతి స్థాపనకే కట్టుబడి యున్నదని ఖలీఫా గారు తెల్పిన విషయము నన్ను చాలా అబ్బురపరచినది. అంతేగాకా అహ్మదియ్యా జమాఅత్ మానవుల బాధలను దూరం చేయుటకు, వారికి సహాయంను అందించుటకు ప్రయత్నిస్తున్న విషయం నన్ను ప్రభావితున్ని చేసినది. అంతేగాకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో మస్జిద్-ఎ- జరార్ కూల్చివేయబడినది. దీనిని బట్టి తెలియునది ఏమనగా మస్జిద్ కేవలం శాంతి సామరస్యపు ప్రాంతమని కూడ అర్థం అవుచున్నది. ఈ విషయము ఎంతో ఆసక్తిని పెంచుతున్నది.

స్వీడన్ రాజదాని స్టాక్ హోంలో కూడ ఒక కార్యక్రమును నిర్వహించిరి. ఆ కార్యక్రమములో కూడ 6 గురు పార్లమెంట్ సభ్యులు పాల్గొనిరి. ఆ తరువాత ప్రభుత్వ అధికారులు కూడ పాల్గొనిరి. అనేక శాఖలకు చెందిన ప్రతినిధులు కూడ పాల్గొనిరి. వారందరు కూడ చాలా ఉత్తమమైన అభిప్రాయాలను వెల్లడించిరి.

ఒక అతిథి ఇట్లనిరి: నేడు నేను నేర్చుకొనుటకు చాలా మంచి అవకాశం లభించినది. వీరు కూడ చాలా ప్రభావితులైరి, అంతేగాకుండా చాలా వరకు విశ్వాసంను కల్గియుండిరి. ఖలీఫా మా ప్రాంతమునకు వచ్చినందుకు నేను చాలా కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. ఏదైన సమస్య ఎదురైనప్పుడు కళ్లు మూసుకొని కూర్చొని అది పరిష్కారమవుతుందిలే అని చూడకూడదనే ఆలోచన ఖలీఫా గారి ప్రసంగం ద్వారా మాలో కల్గినది. ఇది చాలా మార్పును చేకూర్చు సందేశము. అందుకే మేము చాలా కృతజ్ఞతలు తెలుపుచున్నాము.

మరోక అతిథి ఇట్లనిరి: నేటి ప్రపంచములో మానవున్ని తోటి మానవుని నుండి దూరం చేయుటకు అనేక శక్తులు ప్రయత్నిస్తున్నాయి. అందరిని ఏకం చేయుటలో మీరు చాలా వరకు విజయమును సాధించినారు. ఎందుకనగా మనము కలుసుకొన్నప్పుడు మన కన్నులు తెరుచుకొనును. తద్వారా మనము అధికంగా నేర్చుకోగలము.

ఇరాక్ నుండి వచ్చిన ఒక క్రైస్తవ అతిథి సలాం గారు ఇట్లనిరి: నేను ఇరాక్‌లో ఏనాడు కూడ ఇలాంటి విషయాలను వినలేదు. అక్కడి ముస్లిలు మీ ఖలీఫా గారు ప్రవేశపెట్టిన ఇస్లాంను ప్రవేశపెట్టలేదు. ఇరాక్ ప్రజలు ఖలీఫా గారి ప్రసంగం వినినచో ఎంత బాగుండునో, మేము ఇలా వలసలు వచ్చెవారము కాదు. మరియు ఇక్కడి స్వీడిస్ దేశంలో బిచ్చగాళ్ళ వలే జీవించేవారము కాదు. ఇక్కడి స్వీడిస్ దేశీయులు మేము అధికారం చెలాయించడానికి వచ్చినట్లు భావించు

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 27, MAY 2021 Issue No. 21.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

కొనుచున్నారు. ఈ ఆలోచనయే నాకు చాలా బాధను కల్గిస్తునది. ఇరాక్‌లో మీ ఖలీఫ వంటి వారు ఒక్కరు కూడ లేరు. ప్రపంచములో జరుగుచున్న ప్రతి విషయమును ఖలీఫా గారు విడమర్చి చెబుతున్నారు. మీ జమాఅత్ ఇస్లాంలోని అన్నివర్గాల కన్న చాలా ఉత్తమమైనది.

మరొక మహిళ అతిథి ఇట్లనిరి: ఖలీఫా గారి సందేశమే అసలైన సందేశము. అన్ని ధర్మముల వారు ప్రారంభములో ఈ సందేశమునే ఇచ్చిరి. అన్ని ధర్మాల ప్రాథిమిక సందేశము కూడ ఇదియే. ఖలీఫా ఐకమత్యం వైపు ఆహ్వానిస్తున్నారు. వీరి ప్రసంగము వినిన తరువాత ప్రపంచ సమస్యలు ధర్మాల వలన ఏర్పడడం లేదని నాకు అర్థం అయినది. ఒకవేళ ముసల్మానులతో మాకు భేద భావాలున్నచో అవి ధార్మికంగా గాకుండ కేవలం సాంస్కృతికంగా మాత్రమే గలవు.

డెన్మార్క్‌లో ఎలాక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ద్వారా జరిగిన ప్రసారాలలో ఒక జాతియ పత్రిక " క్రిస్చియన్ బిలాదత్" కూడ కార్యక్రమాన్ని గూర్చి ప్రచురించినది. ఈ పత్రిక వారు హోటల్‌లో జరిగిన కార్యక్రమమును ప్రచురించినారు. ఈ పత్రికకు పాఠకులు 50,000 మంది గలరు. అదే విధముగా రేడియో 24 జర్నలిస్ట్‌లు ఇంటర్వ్యు తీసుకొనుటకు మిషన్ హౌజ్‌కు వచ్చిరి. సుమారు 45 ని॥ ఇంటర్వ్యు తీసుకొనిరి. దానిని డెనిష్ భాషలో అదే విధముగా వినిపించడమైనది, ప్రచురించడమైనది. ఈ రేడియో యొక్క శ్రోతలు ఒకే సమయంలో 25వేల నుండి 40 వేల వరకు ఉండెదరు. పి,ఆర్,ఏ టి.వి కూడ ఈ కార్యక్రమమును ప్రసారం చేసినది. మరియు ఇతర సాధనాల ద్వారా బహుశా 30 లక్షల ప్రజల వరకు జమాఅత్ సందేశమును అందించడమైనది, లేదా అందించబడినది.

అదే విధముగా స్వీడన్‌లో కూడ అనేక పత్రికలు మరియు రేడియో చానల్స్, టి, వి మొ॥ సాధనాల ద్వారా సుమారు 6 ఇంటర్వ్యులను ప్రసారం చేయడమైనది. మరియు ఒక జాతియా చానెల్ కూడ సందేశమును ప్రసారం చేసినది. ఈ విధముగా స్వీడన్ మొత్తంలో 80 లక్షల ప్రజల వరకు జమాఅత్ సందేశమును చేరవేయడమైనది.

జమాఅత్ సందేశమును చేరవేసిన విధానమును, ప్రజల మనో భావాలను కూడ నేను మీ ముందు తెలియపర్చినాను. సాధారణంగా ఇస్లాం బోధనలు తెలియజేయడం వలన వారందరికి స్వచ్ఛమైన ఇస్లాం గూర్చిన అవగాహన పెరిగినది. అంతేగాకా ఇస్లాం యొక్క వాస్తవమైన బోదనలు కేవలం అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చడంలోనే గలదని కూడ తెలిసినది. ఆ హక్కులతో పాటే శాంతి, సామరస్యపు సందేశాలు గలవు. మరియు ప్రజల హక్కులను నెరవేర్చుట కూడ గలదు. మరియు జమాఅత్ అహ్మదియ్య ఖిలాపత్‌తో అనుసంధానమై ఉన్నందున వలన వీరు ఆ హక్కులను నెరవేర్చుదరనే అవగాహన వీరికి కల్గినది. కావున ప్రతి అహ్మదీయుడు ఖిలాఫత్‌తో అనుసంధానంగా ఉండడం వలనే ఈ హక్కులను సరైన క్రమంలో నెరవేర్చగలరని గుర్తించుకోవాలి.

స్వచ్ఛమైన ఖిలాఫత్ కేవలం తమను విశ్వసించినవారి భయాంధోళనలనే గాకా ఇతరుల భయాందోళనలను కూడ సామరస్యపు వాతావరణంలోకి మార్చుతుంది. ఇదే అనేకుల అనుభవం. దీనిని ప్రజలు వ్యక్త పర్చినారు. వారందరు తెల్పిన విషయమును నేను సంక్షిప్తంగా మీముందు ప్రస్తావించినాను. వారిలో గల భయం మన కార్యక్రమములో పాల్గొనడం వలన దూరం అయినది. ఎందుకనగా అల్లాహ్ తాలా యొక్క వాగ్దానం ఇది. అందువలనే అల్లాహ్ తాలా సహాయ సహకారాలు కూడ తోడు గలవు. ఈ సహాయమే ఇస్లాం యొక్క అందమైన బోధనలను ఇతరులపై ప్రభావితం చేయును. అందువలనే కొందరు పవిత్ర ఖుర్ఆన్ పఠనమును గూర్చి ప్రస్తావించగా వాటిని కూడ మీముందు తెలుపడం జరిగినది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాకుండ మరేవరైన ఖిలాఫత్‌ను స్థాపించడానికి ప్రయత్నించినచో, లేదా ప్రయత్నించ దల్చినచో వారందరు తమ లక్ష్యములో అపజయును పొందెదరు. అంతేగాకా శాంతిని కూడ స్థాపించలేరు. అందుకే ఒక్కసారి మనము ఖిలాఫత్ ఆరంభ సమయమును పరిశీలించినచో ఖులఫాయే రాషిదీన్‌ల కాలంలో హజ్రత్ ఉమర్ (ర) అనుహు సమయంలో ఎలాంటి మార్పులు ఆ స్వచ్ఛమైన ఖిలాఫత్ ద్వారా చేకూరినాయో మనము గమణించవచ్చును. రోమన్ ప్రభుత్వం ఇరాక్ మరియు సిరియాపై అధికారం చెలాయించుటకు ప్రయత్నించినప్పుడు హజ్రత్ ఉమర్ (ర) స్థాపించిన శాంతి సామరస్యాల వలన ఆయా దేశ ప్రజలైన క్రైస్తవులు ముస్లిం ప్రభుత్వాలే తమను పరిపాలించాలని కోరుకునేవారు. ముసల్మానులు తిరిగి ప్రభుత్వ బాధ్యతలను చేపట్టినప్పుడు వారందరు హర్షంను వ్యక్తం చేసిరి.

కాని నేటి పరిణామాలు ఎలా ఉన్నాయి. సిరియా మరియు ఇరాక్‌లో ఖిలాఫత్ నామముతో ఏర్పడిన సంస్థ ఏమి చేయుచున్నది. ప్రధమముగా వారికి ఎలాంటి అధికారం లేదు. వాస్తవానికి ప్రారంభములో గల బలం కూడ నేడు వారికి లేదు. ఏ కార్యమునైతే వారు ఖిలాఫత్ నామమున నిర్వహించ దలచుకున్నారో అది కేవలం రెండు మూడు సంవత్సరాలలోనే అంతకన్న తక్కువ సమయంలోనే నిర్వీర్యమై నేడు కేవలం అది ఒక సంస్థగా మాత్రమే మిగిలినది. వారు తమవారికే స్వేఛ్చను ఇవ్వలేదు, ఇతరులకు స్వేఛ్చను ఎలా చేకూర్చెదరు. అక్కడికి చేరుకున్న వారందరు కేవలం ఇస్లాం మరియు ఖిలాఫత్ ఉత్సాహంతోనే చేరుకొనిరి. తూర్పు, పశ్చిమ దేశాల నుండి కూడ వెళ్ళిరి. కాని ఇస్లామేతర కార్యకలాపాలను చూసి వారు విస్తూపోయిరి. అందులోని అనేకులు తిరిగి రావడానికి ప్రయత్నించి కూడ రాలేక పోయారు. వారందరు కూడ భయాందోళనలోనే ఉన్నారు, వారి దారులన్ని మూసివేయబడినవి. ఈ విషయమును కూడ మీడియా ఎప్పటికప్పుడు ప్రసారం చేయుచున్నది.

కఠిన స్వభావం గల వారి స్థితి ఎలా ఉన్నదో ఒక్కసారి గమణించండి. కొన్ని రోజుల క్రితం ఒక పాలు త్రాగు పసికందు ఆకలితో అల్లాడుచుండగా, గృహము దూరంగా ఉండడంతో ఆ తల్లి తన బిడ్డకు ఒక చెట్టు క్రింద పాలు త్రాగిస్తుండగా ఆసమయంలో ఇస్లాంను గుత్తాధిపత్యం క్రింద తీసుకున్న ఈ మూర్ఖులు, ఇస్లాంను రక్షించుతామని ప్రగాల్భాలు పలికిన వీరు, పేరుగాంచిన ఖిలాఫత్ యొక్క సైనికులు నీవు రోడ్డుపై కూర్చోని పాలు పట్టించెదవా? అని ఆ తల్లి నుండి ఆపసికందును లాగుకొని ఆ తల్లిని కాల్చి చంపిరి, వాస్తవానికి ఆ తల్లి రొడ్డుకు దూరంగానే ఉండెను. అక్కడ ఈ విధముగా దౌర్జన్యం కొనసాగుతున్నది. కాల్చి చంపుటకు వారు చూపిన సాకు కేవలం ఆ మహిళ ఇస్లామేతర విధానాన్ని అనుసరిస్తున్నది. వారు తమ సమాజంనకు చెందిన వారి స్వేఛ్చనే లాగుకున్నారు. ఇతరులకు ఎక్కడ నుండి స్వేఛ్చను ఇచ్చెదరు.

నేను ఉదాహరించినట్లు హజ్రత్ ఉమర్ (ర) గారి కాలంలో ముస్లిం రాజులు మాకు స్వేఛ్చను ఇస్తున్నారని, తమ క్రైస్తవ రాజులే స్వేఛ్చను ఇచ్చెవారు కాదని క్రైస్తవులు ఆనందించేవారు. కాని నేడు ఏమి జరుగుచున్నది? అందుకు భిన్నంగా మనము చూస్తున్నాము. కాని కేవలం అహ్మదియ్య ఖిలాఫత్ ఒక్కటే తమవారి, ఇతరుల భయాందోళనలను తోలగించి పూర్తి స్వేఛ్చను అందిస్తున్నది. మరియు ఇతర జాతుల వారి అభిప్రాయాలను పరిశీలించిన పిదప అహ్మదియ్య ఖిలాఫత్‌కు అల్లాహ్ తాలా సహాయ సహకారములు గలవని అర్థం అవుచున్నాయి. ఈ సహాయ సహకారాలు ఏనాడు తగ్గవు. నేను తెల్పినట్లు గత 108 సంవత్సారాల నుండి అహ్మదియ్య జమాఅత్ ఇందుకు సాక్ష్యం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: ఒకవేళ ఇది మానవుని నిర్వాహణ అయినచో ఇది ఏనాడో కనుమరుగై పోయేది. కావున ఈ అహ్మదియ్య జమాఅత్, ఖిలాఫత్ యొక్క వాగ్దానం దైవ వాగ్దానం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో కూడ ఈ భాగ్యమును కనుమరుగు చేయాలని అనేకులు ప్రయత్నించినారు. కాని కనుమరుగు చేయలేక పోయిరి. వారు ఒకవేళ నేడు కూడ కనుమరుగు చేయదలుచుకున్నచో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన కనుమరుగు చేయలేరు. మరియు ఈ ఖిలాఫత్, జమాఅత్ వ్యవస్థ అల్లాహ్ తాలా అనుగ్రహంతో ఎల్లప్పుడు కొనసాగుతూనే ఉండును.

ఒకవేళ మనము మన స్థోమతను చూసుకున్నచో ఇంత పెద్ద మొత్తములో ఇస్లాం సందేశమును చేరవేయుదుమనే ఆలోచనయే మనకు కలుగకుండును. కాని అల్లాహ్ తాలా దైవత్వం ఈ సందేశమును ప్రపంచపు నలుమూలల వరకు చేరవేయ దలచనచో ఈ అభివృద్ధిని అడ్డుకొను శక్తి ఎవరికి గలదు. ప్రపంచపు ఏ శక్తి కూడ ఈ కార్యమును అడ్డుకోలేదు. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు ప్రతి అహ్మదీయుడిని విశ్వాసుడిగా తీర్చిదిద్దుతూ ఖిలాఫత్-ఎ- అహ్మదియ్యతో అనుబంధమును కొనసాగించమని, అల్లాహ్ తాలా వాగ్దానాలను ఇంకా ఘనతతో పూర్తి కావడంను తిలకించే బాగ్యమును కల్గించమని మనమందరు అల్లాహ్‌తాలా తో దు:ఆ చేయవలెను.

❁❁❁

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz